తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
23 ఆగష్టు 2024
సంపుటి : 02
సంచిక : 78
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## తక్షణమే విధుల్లోకి రండి



- మీ ఆందోళనతో పేదలు నష్టపోకూడదు
- మీపై అధికారులు చర్యలు తీసుకోకుండా చూస్తాం
- వైద్యులకు సుప్రీంకోర్టు సూచన

**తరంగాలు న్యూఢిల్లీ,**
ఆందోళన చేస్తున్న వైద్యులు విధులకు హాజరుకావాలని సూచన చేసింది సుప్రీంకోర్టు. మీ ఆందోళన కారణంగా పేదలు నష్టపోకూడదని, వెంటనే విదుల్లోకి రావాలని ఆదేశించింది. మీపై అధికారులు ఎలాంటి చర్యలు

-మిగతా 2 లో



# దేశానికి గుదిబండగా మోడీ ద్వయం

- అప్పులకుప్పగా మార్చి అనుయాయులకు పంపకం
- దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులు చేసి పెట్టారు.
- పరివారాన్ని కాపాడుకునే పనిలోనే మోడీ
- ఇడి కార్యాలయం ముందు ధర్నాలో సిఎం రేవంత్
- బిఆర్ఎస్ ఉచ్చులో పడొద్దని రైతులకు సూచన
- అందరికీ రుణమాఫీ చేస్తామని హామీ



**తరంగాలు-హైదరాబాద్,**
అదానీ వ్యవహారాన్ని చట్టసభల్లో రాహుల్ గాంధీ బయటపెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర దర్యాప్తు సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకుని కొందరికే లబ్ది చేకూరేలా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధానాలకు నిరసనగా దేశంలోని అన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం ఆందోళనలు నిర్వహించింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సీఎం పాల్గొని మాట్లాడారు. 'దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులున్నాయి. 16 మంది ప్రధానులు చేసిన అప్పుల కంటే నరేంద్ర మోదీ రెండింతలు ఎక్కువ

-మిగతా 2 లో



## రాహుల్‌కు పెళ్లి అయినట్లు ఉంది

బంగ్లాదేశ్ బ్లిడ్జ్ పత్రికలో కథనం చదివా
కావాలంటే దానిని చూపించడానికి సిద్ధం
మెదక్ ఎంపి రఘునందన్ రావు ప్రకటన

**తరంగాలు-హైదరాబాద్,**
లోక్‌సభ పక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి గతంలోనే పెళ్లి అయినట్లుగా సమాచారం ఉందని మెదక్ ఎంపీ, బీజేపీ సీనియర్ నేత రఘునందన్ రావు హాట్

-మిగతా 2 లో



## ఆదాని మెగా కుంభకోణం పై విచారణ

జెపిసితో విచారణ జరిపించాలి
సెబీ ఛైర్మన్ రాజీనామా చేయాలి
మంత్రి కోమటిరెడ్డి డిమాండ్
గన్‌పార్క్ నుంచి ఇడి ఆఫీస్ వరకు ర్యాలీ
కార్యక్రమంలో పాల్గొన్న మంత్రుల

**తరంగాలు-హైదరాబాద్,**
తెలంగాణలో టీఆర్ఎస్ లేదు.. అది ఎప్పుడో బీజేపీలో కలిసిపోయిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈడి ఆఫీస్ ముందు టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపట్టారు.

-మిగతా 2 లో




## తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలకు కొత్త షెడ్యూల్

డిసెంబర్ 15, 16 తేదీల్లో పరీక్షల నిర్వహణ

**హైదరాబాద్,** తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలకు కొత్త షెడ్యూల్ వచ్చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్

-మిగతా 2 లో

# రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాట




- రాష్ట్రవ్యాప్తంగా రైతులతో కలసి ఆందోళనలు
- గ్రామాల్లోకి రండి..రుణమాఫీ జరిగిందో లేదో తెలుస్తుంది
- చేవెళ్లలో ధర్నాలో పాల్గొన్న కెటిఆర్ సవాల్

**తరంగాలు-హైదరాబాద్**
రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాటపట్టింది. రేవంత్ సర్కార్ మెడలు వంచి ఎటువంటి ఆంక్షల్లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ధర్నా చేపట్టింది. రాష్ట్ర రైతాంగానికి బాసటగా నిలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు కదంతొక్కారు. అన్ని మండల కేంద్రాల్లో రైతుల కలిసి పార్టీ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. కొన్ని

-మిగతా 2 లో



## పార్టీ గుర్తు, జెండాను ఆవిష్కరించిన విజయ్

పార్టీ శ్రేణులతో కలిసి ప్రతిజ్ఞ చేసిన నటుడు

**చెన్నై,**
తమిళ అగ్ర నటుడు, దళపతి విజయ్ రాజకీయ అరంగేట్రంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆయన పార్టీ తమిళగ వెట్రి కజగం జెండాను, పార్టీ గుర్తును ఆవిష్కరించారు. చెన్నైలోని టీవీకే పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజయ్, ఆయన తల్లిదండ్రులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జెండాతో పాటు.. పార్టీ గీతాన్ని కూడా

-మిగతా 2 లో

## హసీనాను మాకు అప్పగించండి..



భారత్‌ను కోరిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ

**న్యూఢిల్లీ,**
షేక్ హసీనా ప్రస్తుతం భారత దేశంలో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. అయితే హసీనాను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ భారత్‌ను కోరింది. హసీనాపై బంగ్లాలో హత్యా అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయని తెలిపింది. ఈ క్రమంలోనే ఆమెను తమ దేశానికి అప్పగించాలని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ భారత్ ను డిమాండ్ చేసింది. షేక్ హసీనాకు పొరుగు దేశం ఆశ్రయం కల్పించడం విచారకరం.

-మిగతా 2 లో

## రుణమాఫీపై నిజస్వరూపం బయటపడింది

రేవంత్ మోసం..కాంగ్రెస్ పాపంలా మాఫీ
ఇంకా 22లక్షల మందికి రుణమాఫీ కాలేదు
జనగామ ధర్నాలో హరీష్ రావు విమర్శలు




**జనగామ,** రైతుల రుణమాఫీ విషయంతో సీఎం రేవంత్ రెడ్డి నిజస్వరూపం బయట పడిందని,మోసం రేవంత్ రెడ్డిది, పాపం కాంగ్రెస్ పార్టీదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలో రుణమాఫీపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాల ఆయన పాల్గొని

-మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# తక్షణమే విధుల్లోకి రండి

(మొదటి తరువాయి)

తీసుకోకుండా చూస్తామని సీజేఐ ధర్మాసనం స్పష్టం చేసింది.దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతా డాక్టర్ హత్యాచార ఘటనపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. విచారణ జరువుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనానికి స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసింది సీబీఐ. సీల్ కవర్‌లో రిపోర్ట్‌ను అందజేసింది. కేసు దర్యాప్తు పురోగతిని నివేదికలో ప్రస్తావించింది. ఇదిలావుండగా ఆందోళన చేస్తున్న డాక్టర్లు విధులకు హాజరుకావాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. డ్యూటీ చేస్తూనే ఆందోళన చేస్తున్నామని వైద్య సంఘాలు తెలిపాయి. విధులకు హాజరైనప్పటికీ క్యాజువల్ లీవ్ కట్ చేసి వేధిస్తున్నారని వెల్లడించాయి. తొలుత విధులకు హాజరుకావాలని సూచించింది సీజేఐ ధర్మాసనం. వైద్యులు పని చేయకపోతే ప్రజా ఆరోగ్య వ్యవస్థ ఎలా నడుస్తుందని సూటిగా ప్రశ్నించింది.ఆసుపత్రుల్లో వసతులు ఏ విధంగా ఉంటాయో తాము అర్థం చేసుకోగలమన్నారు సీజేఐ. గతంలో ఓసారి మిత్రుడ్ని చూడ్డానికి వెళ్లి ఓ రాత్రి అక్కడే పడుకున్నానని, అక్కడి పరిస్థితులను కళ్లతో చూడాల్సి వచ్చిందన్నారు. నేషనల్ టాస్క్‌ఫోర్స్‌లో రెసిడెంట్ డాక్టర్లను చేర్చాలని ఆయా సంఘాలు కోరాయి.రెసిడెంట్ డాక్టర్ల సమస్యలను నేషనల్ టాస్క్‌ఫోర్స్ వింటుందని సీజేఐ భరోసా ఇచ్చారు. కమిటీలో భాగస్వాములుగా ఉండడానికి, కమిటీ ఎదుట వాదన చెప్పడానికి తేడా ఉంటుందన్నది డాక్టర్ల తరపు న్యాయవాదుల వెల్లడించారు. ఒక్కోసారి వైద్యుల డ్యూటీ 48 గంటల పాటు ఉంటుందన్నారు. ఈ స్థితిలో వైద్యుడి మానసిక, శారీరక స్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనివేళలు, వర్కింగ్ కండిషన్‌పై ఎన్టీఎఫ్ దృష్టి సారిస్తుందన్నారు. ఎన్టీఎఫ్‌లో ఉన్న వైద్యులు ఈ స్థితిని దాటి వచ్చినవారేనని, వర్కింగ్ కండిషన్స్, ఇతర సమస్యల గురించి తెలుసన్నారు. సీబీఐ సమర్పించిన స్టేటస్ రిపోర్ట్ పరిశీలించింది సుప్రీంకోర్టు. ఘటన జరిగిన ఐదో రోజు దర్యాప్తు మా చేతికి అందిందని సొలిసిటర్ జనరల్ వెల్లడించారు. అప్పటికే చాలావరకు మార్చేశారని వివరించారు. ప్రతి ఒక్కటీ వీడియోగ్రఫీ జరిగిందని, మృతదేహానికి అంత్యక్రియలు జరిగిన తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారని బెంగాల్ ప్రభుత్వం తరపు న్యాయవాది కపిల్ సిబాల్ తెలిపారు. సీనియర్ డాక్టర్లు, సహచరులు ఒత్తిడి చేయడంతో వీడియోగ్రఫీ చేశారని, అంటే అక్కడ కవరప్ ఏదో జరుగుతుందని వారంతా భావించారన్నారు.

# దేశానికి గుదిబండగా మోడీ ద్వయం

(మొదటి తరువాయి)

చేశారు. మోడీ తన పరివారాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. దేశాన్ని మోదీ, అమిత్‌షా, అదానీ, అంబానీ చెరబట్టారు. సెబీ ఛైర్‌పర్సన్ అక్రమాలపై విచారణ జరపాలి. వర్సిటీలు, ప్రాజెక్టులను మొదలుపెట్టిన దార్శనిక ప్రధాని నెహ్రూ. ఇందిరా గాంధీ భూసంస్కరణలు ప్రవేశపెట్టి బలహీనవర్గాలకు భూములు పంచారు. రాజీవ్‌గాంధీ తెచ్చిన సాంకేతిక విప్లవం వల్లే ఐటీ అభివృద్ధి సాధ్యమైంది. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ మా ప్రయారిటీ అని నెహ్రూ పరిపాలన సాగించారని, బ్యాంకులను రైతుల కోసం ఇందిరాగాంధీ జాతీయం చేశారని అన్నారు. పేదలకు భూములు ఇచ్చి ఇందిరాగాంధీ ఆత్మగౌరవం పెంచారని, సాంకేతిక రంగాన్ని పెంచి పోషించారు రాజీవ్ గాంధీ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సాంకేతిక విప్లవం తెచ్చారు రాజీవ్ గాంధీ అని, పీవీ లాంటి ప్రధానులు దేశం కోసం ప్రణాళికలు రచించి దేశాన్ని ముందుకు నడిపించారన్నారు. స్వతంత్ర పోరాటం కోసం గుజరాత్ నుండి గాంధీ.. వల్లభాయ్ పటేల్ బయలుదేరారని, అదే గుజరాత్ నుండి.. మోడీ.. అమిత్ షా లు బయలు దేరారని, ఆ ఇద్దరినీ చూస్తే దేశం గర్విస్తుంది? ఈ ఇద్దరు దేశం సంపద లూటీ చేస్తున్నారన్నారు. అంతేకాకుండా..'బీఆర్ఎస్ సన్నాసులు ఈ విషయంలో బీజేపీ నీ ఎందుకు నిలదీయడం లేదన్నారు. . బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందో.. మలినం అవుతుందో వాళ్ళ ఇష్టం. కేసీఆర్ ఎందుకు బీజేపీ దోపిడీ మీద ఎందుకు స్పందించడం లేదు. ట్విట్టర్ టిల్లు ఎందుకు మాట్లాడరు. బీజేపీకి అనుకూలం కాబట్టే ఆయన స్పందించరు. జేసీసీ విషయంలో బీఆర్ఎస్ విధానం ఏంటి..? అమిత్ షా.. మోడీని మెప్పించడానికి రాజీవ్ గాంధీ విగ్రహం తీసేస్త అంటున్నారు. ఎయిర్ పోర్ట్ కి రాజీవ్ గాంధీ పేరు మారుస్తాం అంటున్నారు. చెయ్ వేసి చూడు.. వీపు పగలకొట్టక పోతే పేరు మార్చుకుంట. తెలంగాణకి తల్లి సోనియా గాంధీ. సచివాలయం బయట కాదు.. లోపల తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం. పదేళ్లు ఈ సన్నాసులు ఎందుకు పెట్టలేదు తెలంగాణ తల్లి విగ్రహం. రైతుల ముసుగులో బీఆర్ఎస్ ధర్నాలు చేస్తోందని మ ఒడిపడ్డారు. ఏ రైతుకు మాఫీ కాకున్నా..కలక్టర్ కార్యాలయం లో కౌంటర్ పెట్టిన. 18 వేల కోట్లు రైతుల ఖాతాలో వేశాం. కేటీఆర్? తప్పుడు మాటలు మానుకో మాది ప్రజా పాలన రైతులకు..ప్రజలకు అందుబాటులో ఉన్నాం. రోజూ మేము 18 గంటలు ప్రజల మధ్యనే ఉంటున్నాం. ధర్నా చేయాల్సిన అవసరం ఏముంది. ప్రజల్ని పట్టించుకోకుండా ఉన్నారు మీరు. కాకుల లెక్క.. గద్దల లెక్క పిక్కుతున్నది వీళ్లే కదా. కేటీఆర్..హరీష్ లాంటి సన్నాసులు కదా మిమ్మల్ని దోచుకుంది. వాళ్ళు మిమ్మల్ని మోసం చేయడానికి వస్తున్నారు. పదేళ్లలో మీరు ఎంత మాఫీ చేశారు.. మేము ఎంత చేశామో చర్చకు సిద్ధం. నెక్ట్స మా జగ్గన్న నే చూసుకుంటారు. సోషల్ మీడియా నీ నమ్ముకున్న మోడీ ఏమయ్యారు. మీరు అంతే ఐతరు 400 గెలుస్త అని మోడీ ప్రచారం చేసుకున్నారు.. ఏమైంది. వచ్చే ఎన్నికల్లో 39 లో 9 కూడా రావు' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇకపోతే రూ.2 లక్షల రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం వందశాతం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సన్నాసుల మాటలు నమ్ముకొని రైతులు ఆగం కావద్దని సూచించారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్క రైతుకి న్యాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కొన్ని సాంకేతిక కారణాలతో కొందరికి మాత్రమే రుణాలు మాఫీ జరగలేదని, త్వరలోనే పూర్తిగా రుణాలు మాఫీ అవుతాయని పేర్కొన్నారు. ఏ ఒక్కరికి రుణం మాఫీ కాకపోయినా.. ఇక్కడ తాము ఉన్నామన్న విషయాన్ని మర్చిపోవద్దని కోరారు. 'ఏ రైతుకి రుణమాఫీ రాకపోయినా మేం ఉన్నాం. కలెక్టర్ ఆఫీసుల్లో కుర్చీ వేసి ఆఫీసర్లను కూర్చోబెట్టాం. రైతు విషయంలో కొందరు దొంగ దీక్షలు చేస్తున్నారు. రైతులకు రోడ్డెక్కాల్సిన బాధ ఏమొచ్చింది? సన్నాసులను నమ్ముకొని ఆగం కావద్దు. రైతుల సమస్యలు విననప్పుడు ధర్నాలు చేయాలి. మీ సమస్యలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తొందర పడొద్దని కర్షక సోదరులను కోరుతున్నాం

# రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాట

(మొదటి తరువాయి)

చోట్ల పోలీసులు అడ్డుకుంటున్నప్పటికీ.. నిరసన కొనసాగిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామిని నిలుపుకోవాలని, రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేసారు. చేవెళ్లలో సబితతో కలసి కెటిఆర్ ధర్నాకు దిగారు. జిల్లాల్లో నేతలు ధర్నాల్లో పాల్గొన్నారు. రైతు రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి సవాల్ విసిరారు. రేవంత్‌కు దమ్ముంటే ఎలాంటి సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి రావాలని పిలిచారు. రుణమాఫీ జరిగిందో.. లేదో గ్రామాల్లోకి వెళ్లి అడుగుదామని అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ భారీ ధర్నా చేపట్టింది. చేవెళ్లలో నిర్వహించిన ఈ ధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. 'రైతు రుణమాఫీ చెయ్యకపోతే నీ లాగుల్లో తొండలు వదిలి రుణమాఫీ అయ్యేదాకా వదిలిపెట్టం' అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదని.. భారత రైతు సమితి కూడా అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని.. అంతం కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను వెండపడుతామన్నారు. రైతు రుణమాఫీ అని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలని, సీఎం డౌన్ డౌన్ అంటూ కేటీఆర్ నినదించారు. మూడు రోజుల క్రితం నర్కోడా గ్రామానికి వెళ్లానని.. గ్రామాల్లో ఇప్పుడు కళ తప్పిందని అక్కడి ప్రజలు అన్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. డిసెంబర్ 9 నాడు అధికారంలోకి రాగానే రైతు రుణమాఫి చేస్తానని సోనియా గాంధీ మీదా ఒట్టు వేసి చెప్పాడని రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రైతుల రుణమాఫి కావాలంటే రూ. 49 వేల కోట్లు ఖర్చు అవుతుందని బ్యాంకు అధికారులు చెప్పారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో దేవుల్ల మీద ఒట్టు పెట్టారని.. రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. 'దేవెళ్ళు కూడా అడుగుతున్నారు.. రేవంత్ రెడ్డి ఎక్కడకి పోయాడని.. మమ్మల్ని మోసం చేశాడని.' అని తనదైన శైలిలో సీఎంపై విరుచుకుపడ్డారు కేటీఆర్. డబ్బులు లేక రైతు రుణమాఫీ విషయంలో కొర్రీలు పెట్టారని దుయ్యబట్టారు. రూ. 31 వేల కోట్లు అవసరమని కేబినెట్‌లో పెట్టారని.. బ్జడెట్‌లో చూస్తే రూ. 26 వేల కోట్లే పెట్టారని విమర్శించారు. ఇదే అంశంపై అసెంబ్లీలో తాము ప్రశ్నిస్తే తమ మైక్‌లు కట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు.

# రుణమాఫీపై నిజస్వరూపం బయటపడింది

(మొదటి తరువాయి)

ంవంత్ రెడ్డి జనగామకు వచ్చి కొమురవెల్లి మల్లన్న మీద ఒట్టు వేసి ఆగస్టు 15 వరకు రైతులకు రుణమాఫీ చేస్తా అన్నడు. ఏ ఊర్లో నైనా వంద శాతం రుణమాఫీ అయిందా? అని ప్రశ్నించారు. ఇంకా 22 లక్షల మందికి రుణమాఫీ కాలేదు. ఇదే విషయాన్ని కాంగ్రెస్ మంత్రులే ఒప్పుకున్నారని గుర్తు చేశారు. రుణమాఫీ మొత్తం కాలేదని, తెలంగాణ ప్రజలను కాపాడాలని యాదగిరిగుట్ట నర్సింహ స్వామిని వేడుకున్నాని చెప్పారు. ఆగస్టు నెల వచ్చినా ఊర్లల్లో చెరువులు నింపడం లేదు. రైతుబీమా, రైతుబంధు ఇచ్చి చెరువులు నింపిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. జాబ్ క్యాలెండర్ ఏమైంది? రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ అని నిలదీశారు. అసెంబ్లీలో చర్చకు రేవంత్ రెడ్డి భయపడ్డాడని ఎద్దేవా చేశారు. అలాగే పోలీసులను హెచ్చరిస్తున్న మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. చీఫ్ సెక్రటరీ మెడలు వంచైనా సరే రుణమాఫీ చేయిస్తాం. ఆయన వెంట ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నేతలు దాడి చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. కారు అద్దాలు ధ్వంసం చేసి రాళ్లు, కోడిగుడ్లతో దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. సో కాల్డ్ ప్రజాపాలనలో నాయకులు, జర్నలిస్టులపై దాడులు చేస్తారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని నిలదీశారు. బీఆర్ఎస్ పాలనలో ఏనాడు ఇలాంటి దాడులు జరగలేదని అన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రశ్నించే గళాలను రేవంత్ సర్కారు అణిచివేసే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. తిరుమలగిరి పట్టణంలో దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీని హరీశ్‌రావు కోరారు. కాంగ్రెస్ పిట్ట బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదని అన్నారు. నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చేదాక, రైతులందరికీ రుణమాఫీ పూర్తి చేసే దాకా పోరాటం కొనసాగిమని తెలిపారు. ఎక్కడిక్కడ నిలదీస్తామని చెప్పారు.

# రాహుల్‌కు పెళ్లి అయినట్లు ఉంది

(మొదటి తరువాయి)

కామెంట్స్ చేశారు. రాహుల్ గాంధీకి పెళ్లి అయిందని బంగ్లాదేశ్ వార్తాపత్రిక బ్లిట్జ్‌లో వార్త వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆ పత్రికలో రాహుల్‌తో ఉన్న అమ్మాయి ఎవరని రఘునందన్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ విదేశీ జర్నలిస్టులు రాసిన పత్రికలనే నమ్ముతారు. అందులో వార్తలు రాసే వ్యక్తి ఒక షేర్స్ బ్రోకర్. హిండెన్ బర్గ్ నమ్మిన రాహుల్ బంగ్లాదేశ్ బ్లిడ్జ్ పేపర్‌ను కూడా నమ్మాలి. ఆ పేపర్‌లో రాహుల్ గురించి స్పష్టంగా రాశారు. కాంగ్రెస్ నేతలు హిండెన్ బర్గ్‌ను నమ్మితే నేను బ్లిట్జ్‌ను నమ్ముతా. అందులో ప్రచురితమైన ఫొటోలో రాహుల్‌తో ఉన్న అమ్మాయిలు ఎవరు? రాహుల్ పెళ్లి చేసుకున్నారా? లివింగ్ రిలేషన్‌షిప్‌లో ఉన్నారా అనేది తేలాలి. సీఎం రేవంత్.. రాహుల్ అపాయింట్మెంట్ ఇప్పిస్తే నేను ఢిల్లీకి వెళ్లి రాహుల్‌కి బ్లిట్జ్ పేపర్ చూపిస్తానని అన్నారు. అదానీ తప్పుడు వ్యక్తి అయితే ఆయనతో ఒప్పందాలు ఎందుకు చేసుకున్నారు? సెబీ ఛైర్మన్ అయితే షేర్స్ కొనకూడదా? హిండెన్ బర్గ్ విడుదల చేసిన రిపోర్ట్‌ని పరిశీలించిన సుప్రీం కోర్టు ఎక్కడా అవకతవకలు జరగలేదని తీర్పు ఇచ్చింది.

## తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలకు కొత్త షెడ్యూల్

(మొదటి తరువాయి)

ప్రకారం ఈ పరీక్షలు ఆగస్టు 7, 8 తేదీల్లోనే జరగాల్సి ఉంది. కానీ, డీఎస్సీ, గ్రూప్ -2 పరీక్షల మధ్య వారం రోజులు మాత్రమే వ్యవధి ఉండటంతో ఈ పరీక్షలను వాయిదా వేయాలంటూ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్‌కు రీషెడ్యూల్ చేస్తున్నట్లు ప్రకటించిన టీజీపీఎస్సీ.. తాజాగా పరీక్షల షెడ్యూల్‌ని విడుదల చేసింది. మొత్తం 783 గ్రూప్- 2 పోస్టులకు 5.51లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. కొత్త షెడ్యూల్ ప్రకారం.. రెండు సెషన్లలో పరీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు ఒక సెషన్, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5.30గంటలవరకు రెండో సెషన్‌లో పరీక్షలు జరుగుతాయని టీజీపీఎస్సీ కార్యదర్శి డా.ఇ. నవీన్ నికోలస్ వెల్లడించారు. ఈ పరీక్షలు ప్రారంభానికి వారం రోజుల ముందునుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

## పార్టీ గుర్తు, జెండాను ఆవిష్కరించిన విజయ్

(మొదటి తరువాయి)

ఆవిష్కరించారు. ఎరుపు, పసుపు రంగుల్లో ఉన్న ఈ జెండాపై రెండు ఏనుగులు అటూ, ఇటూ ఉన్నాయి. పార్టీ జెండా, గీతాన్ని ఆవిష్కరించిన దళపతి విజయ్.. పార్టీ శ్రేణులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. తమ పార్టీ విధానం ఇదీ అంటూ చాటిచెప్పారు. 'మన దేశ స్వాతంత్య్రం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన యోధులను, తమిళ నేల నుంచి వెళ్లి మన హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన సైనికులను ఎప్పటికీ స్మరించుకుంటాం. కులం, మతం, ప్రాంతం లింగం పేరుతో జరుగుతున్న వివక్షను మేం తొలగిస్తాం. అందరికీ సమానహక్కులు, అవకాశాల కోసం కృషి చేస్తాం. సమానత్వం అనే సూత్రాన్ని బలంగా సమర్థిస్తాం. వీటి ప్రజలకు అవగాహన కల్పిస్తాం.' అని విజయ్, పార్టీ శ్రేణులు ప్రతిజ్ఞ చేశారు. ఏడాది ఫిబ్రవరిలో దళపతి విజయ్.. తమిళగ వెట్రి కజగం పార్టీని ప్రారంభిస్తున్నట్లు ప్రకించారు. ఆ సందర్భంగా 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తానని ప్రకటించారు. ఈ క్రమంలోనే ఎన్నికలకు సమాయత్తం అవుతున్న దళపతి.. నేడు తన పార్టీ జెండాను, గీతాన్ని ఆవిష్కరించారు. అయితే, లోక్‌సభ ఎన్నికల్లో ఎవరికీ మద్దతు ప్రకటించని విజయ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి పంథాను అనుసరిస్తారనేది ఇంట్రస్టింగ్‌గా మారింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఒంటరిగా పోటీ చేస్తారా? లేక ఏదైనా పార్టీతో పొత్తు పెట్టుకుని ముందుకెళ్తారా? అనేది ఆసక్తి రేపుతోంది.

# ఆదాని మెగా కుంభకోణం పై విచారణ

(మొదటి తరువాయి)

గన్ పార్క్ నుండి ఈడీ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, ఎంపీలు, ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం కోమటి రెడ్డి మాట్లాడుతూ.. ఆదాని మెగా కుంభకోణం పై విచారణ జరపాలన్నారు. సెబీ చైర్మన్ అక్రమాలపై జేపీసీ వేయాలని, సెబీ చైర్మన్ రాజీనామా చేయాలని తెలిపారు. దోషులకు చట్టపరంగా శిక్షించాలనే డిమాండ్లతో ఈ ఆందోళన చేపట్టామన్నారు. మోడీ నల్లధనం తెస్తానని.. పేదల ఖాతాలో పదిహేను లక్షలు వేస్తానని 15 పైసలు కూడా వేయలేదన్నారు. అదానీ మాత్రం ప్రపంచంలోనే ధనవంతులు జాబితాలో చేర్చాడు మోడీ అని మండిపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడమే లక్ష్యంగా పనిచేద్దాం.. లేదంటే మోడీ ఈ దేశాన్ని నలుగురి చేతిలో పెట్టి నాశనం చేస్తారన్నారు. టీఆర్ఎస్, బీజేపీ ఒకటయ్యాయన్నారు. లేదంటే 14 ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలిచేదన్నారు.


# హసీనాను మాకు అప్పగించండి..

(మొదటి తరువాయి)

ఆమె బంగ్లా విజయాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారు. హసీనాను న్యాయబద్ధంగా బంగ్లాదేశ్‌కు అప్పగించండి. పలు కేసుల్లో ఆమెను విచారించేందుకు మా దేశ ప్రజలు, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఆమెను విచారణ ఎదుర్కోనివ్వండి అని బీఎన్పీ పార్టీ సెక్రటరీ జనరల్ మీర్జా ఫఖ్రుల్ ఇస్లాం పేర్కొన్నారు. విద్యార్థులు చేపట్టిన రిజర్వేషన్ల ఆందోళనలో బంగ్లాదేశ్ అట్టుడికిపోయింది. ఈ అల్లర్లలో వందల మంది ప్రాణాలు కోల్పోగా అనేక మంది గాయాలపాలయ్యారు. ఈ నేపథ్యంలోనే మృతుల కుటుంబాలు పోలీసులను ఆశ్రయించారు. వారి కుటుంబ సభ్యుల మరణాలకు హసీనా కారణమని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. దీంతో ఆమెపై, ఆమె అనుచరులపై పోలీసులు పలు కేసులు నమోదు చేశారు. హసీనాపై ఇప్పటి వరకు 31 కేసు నమోదయ్యాయి. ఇందులో 26 హత్య అభియోగాలు కూడా ఉన్నాయి. మారణహోమానికి కారకులయ్యారనే ఆరోపణలపై నాలుగు కేసులు నమోదయ్యాయి. కిడ్నాప్‌కు సంబంధించిన మరో కేసు కూడా ఆమెకు నమోదైంది. బంగ్లాదేశ్ అల్లర్ల కారణంగా ప్రధాని పదవి నుంచి దిగిపోయిన హసీనా కుటుంబ సభ్యులు, ఆమె కుమారుడు సాజీత్ వాజెద్, కుమార్తె సైమా వాజెద్ సోదరి షేక్ రెహానాను హత్య కేసుల్లో నిందితులుగా చేర్చారు. హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. ఈ నేపథ్యంలోనే ఆ దేశ నేషనలిస్ట్ పార్టీ భారత్ ను హసీనాను తమ దేవానికి అప్పగించాలని డిమాండ్ చేసింది.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# యాదాద్రి స్వామి మీద ఒట్టేసి రైతులను దగా చేసిన రేవంత్ రెడ్డి





### -మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం చేసిన ధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రి తన్నీరు హరిష్ రావు పాల్గొని మాట్లాడుతూ ఆగస్టు15 లోగా రైతులందరికి రుణ మాఫీ చేస్తా అని రేవంత్ రెడ్డి యాదాద్రి స్వామి మీద ఒట్టేసి రైతులను దగా చేశారని తెలంగాణ ప్రజలకు ఎలాంటి కీడు జరగొద్దని కోరుతూ యాదాద్రిలోని తూర్పు రాజ గోపురం వద్ద పాప పరిహార పూజలు నిర్వహించి ముఖ్యమంత్రి చేసిన పాపం తెలంగాణ ప్రజలకు శాపం కాకుండా చూసి రక్షించాలని లక్ష్మీ నరసింహ స్వామికి పూజలు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ పిలుపు మేరకు రైతు ధర్నా చేస్తున్నాం. బాల్కొండలో పోలీసులు ధర్నాలో పాల్గొనవద్దు అని ప్రజలకు నోటీసులు ఇచ్చారు. కొండారెడ్డి పల్లిలో సరితా, విజయ రెడ్డి అనే జర్నలిస్టుల మీద దాడి చేయడం దారుణం. అదిలాబాద్ లో మొన్న రైతులను అరెస్టులు చేశారు. ప్రజారాజ్యంలో అణిచివేతలేనా, రైతులు బాధలు చెప్పుకునే హక్కు కూడా ప్రజలకు లేదా? దుర్మార్గపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఋణ మాఫీ అని రణం చేస్తున్నారు. ఎద్దు ఏడ్చిన ఏవుడం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు. రుణమాఫీ వంద శాతం చేసేదాకా నీ వెంట పడతాం. పోలీసులు చట్టానికి బద్దులై పని చేయాలి. యాదాద్రి లక్ష్మి నరసింహా



స్వామి వద్దకు వచ్చాం. ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫి అన్నారు రేవంత్ రెడ్డి.అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అని మోసం చేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో దేవుళ్ళ మీద ఒట్టు వేసిండు . యాదాద్రి లక్ష్మి నరసింహా స్వామి మీద కూడా ఒట్టు వేశారు. మాట తప్పారు. పాలకులే పాపం చేస్తే ఎలా ప్రజలకు ఆ పాపం జరగవద్దని దివాలా కోరు సీఎంను క్షమించాలని, ప్రజలకు మంచి జరగాలని వెదుకున్నాం. పంద్రాగస్టు అయిపోయింది కానీ రుణమాఫీ కాలేదు. రైతు ద్రోహం కాదు దైవ ద్రోహానికి రేవంత్ పాల్పడ్డాడు. నన్ను రాజీనామా చెయ్యి అన్నాడు. నేను అలా అనను. ప్రజలకు మంచి చేయడమే నాకు తెల్సు. పార్టీలు మారిన చరిత్ర నీది. ఓడిపోతే సన్యాసం అని మాట తప్పింది మీరు. 17 లక్షల రైతులకు రుణమాఫీ చేసేది వుంది అని ఉత్తమ్ అంటారు. పొంగులేటి 12 వేల కోట్లు అన్నారు. తుమ్మల గారు 17 వేల కోట్లు మాత్రమే చేశాం. మొత్తం 31 వేల కోట్లు చేసేది ఉందన్నారు. అయ్యింది తక్కువ కానిది ఎక్కువ. ఇది వ్యవసాయ మంత్రి తుమ్మల చెప్పిన మాట. ఇంకా 56 శాతం రుణమాఫీ బాకీ ఉంది. ఎవరు రాజీనామా చెయ్యాలి. నీతి నిజాయితి ఉంటే బహిరంగంగా క్షమాపణ చెప్పు దేవుడా నన్ను క్షమించు అని ప్రాయశ్చిత్తం చేసుకో నువ్వు చేసుకోవ్వు కాబట్టి మేము దేవుడి వద్దకు వచ్చాం. ఈ దగాకోరు ముఖ్యమంత్రిని క్షమించు అని వేడుకున్నాం. తెలంగాణ ప్రజలను దీవించు అని వేడుకున్నాము. రుణమాఫీ అందరికీ వచ్చేలా, రైతుబంధు ఇచ్చేలా పోరాటం చేసేందుకు మాకు బలం ఇవ్వు అని దేవుణ్ణి వేడుకున్నాం. ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టం. ప్రతి ఒక్కరికీ రుణమాఫీ వచ్చేలా పోరాటం చేస్తం. ఎంతమందికి ఋణం ఉన్నది దమ్ముంటే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రుణమాఫీ అయితే రైతులు ఎందుకు రోడ్లమీదకు వచ్చి ఎందుకు ధర్నాలు చేస్తున్నారు. రైతు బంధు ఎప్పుడు ఇస్తావ్. ఆగష్టు దతుతున్నది. అది ఇచ్చేలా పోరాటం చేస్తం. నువు ఇస్తానన్న రెండు లక్షల రుణమాఫీ చెయ్యి. మీద ఉన్నది కట్టుమని ఎందుకు ఒత్తిడి చేస్తున్నావ్. స్పీకర్, ఎమ్మెల్యేలకు ఇస్తున్నావ్ రుణమాఫీ కానీ ఆర్టీసి కార్మికులకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఎందుకు ఇవ్వడం లేదు. డిసెంబర్ 7 వరకు మాత్రమే వడ్డీ చెల్లిస్తాం అంటే ఎలా. నువ్వు చేసింది పూర్తి మాఫీ కాదు పాక్షిక మాఫీ. డిసెంబర్ 9 నాడు నువు మాఫీ చేస్తే ఆ వడ్డీ రైతుల మీద పడేది కాదు.యాదాద్రి నుండి యాత్ర ప్రారంభించాం. ఎక్కడెక్కడ ప్రమాణం చేసిండో అన్ని చోట్లకు వెళ్తాం.

# ఋణమాఫీ కొందరికేనా ?

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు రైతు వేదికల వద్దకు వచ్చిన రుణమాఫీ కానీ రైతులు పడుతున్న ఆవేదన. ప్రభుత్వం ప్రజల కిచ్చిన వాగ్దానం అందరికి రెండులక్షల ఋణమాఫీ అనటంతో బ్యాంక్ లో అప్పు తీసుకున్న ప్రతి అన్నదాత ఆనందపడ్డాడు .కొత్త ప్రభుత్వం వస్తే రైతన్న కష్టాలు తీరుతాయని అందరు ఆశపడ్డారు .కాని నేడు తీవ్ర నిరాశతో అన్నదాత అందోళన చెందుతున్నాడు . కారణం , రుణమాఫీకి కొర్రీలు ,రేషన్ కార్డు లేదని , కుటుంబంలో ఒక్కరికే అని ,కొత్త షరతులు పెడుతూ బ్యాంక్ లోన్ తీసుకున్న రైతులకు తిప్పలు పెడుతుంది ప్రభుత్వం . కుటుబంలో ఒక తండ్రికి నలుగురు కొడుకులు ఉంటారు. ఎవరి బతుకు వారిది అలాంటపుడు కుటుంబంలో ఒక్కరికే అని షరతులు పెడితే , మిగతావారు ఏమైపోవాలి . ప్రభుత్వం ఒక్కసారి ఆలోచన చేయాలి . మీకు లోన్ మాపి కాదని ,రేషన్ కార్డు అనేది దేనికి ప్రామాణికం కాదని ,కేవలం ఉచిత బియ్యము పొందుటకు మాత్రమే అని చెప్పింది ప్రభుత్వమే కదా ! మరి అలాంటప్పుడు ఋణమాఫీకి లింకేందుకు ?ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పట్టాదారు పాస్ పుస్తకంతో లోన్ ఉన్న ప్రతి రైతుకు ఋణ మాపి చేయలని కోరుచున్నాము . ఆవేదనలో,ఋణమాపి కాని రైతన్నలు .

# మృతురాలు గడ్డమీది ముత్యాలమ్మ కుటుంబానికి 50 కిలోల బియ్యం

### -గుండ్లపల్లి పెద్దగొల్ల ముఖ్యర్ల వెంకటేష్ యాదవ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ సీనియా నాయకురాలు మాజీ ఎంపిటిసి గడ్డమీది ముత్యాలమ్మ అకాల మరణం చెందడంతో వారి దశదినకర్మ రోజు కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ముఖ్యర్ల వెంకటేష్ యాదవ్ (గుండ్లపల్లి పెద్దగొల్ల)ముత్యాలమ్మ కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ రాజీవ్ యూత్, స్టార్ ఇందిరా యూత్, స్టార్ యువసేన యూత్ సభ్యులు గుండ్లపల్లి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పేరుతో లక్షలాది రైతుల్ని వంచించిన కాంగ్రెసు ప్రభుత్వం

### -ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధం





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** రుణమాఫీ పేరుతో లక్షలాది రైతుల్ని వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. ఈ కష్టకాలంలో అన్నదాతలకు అండగా ఉండి సంపూర్ణ రుణమాఫీ కోసం వారి పక్షాన కొట్లాడాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'రైతు రణం' పేరుతో రాష్ట్రవ్యాప్త ధర్నాలకు పిలుపునిచారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు మాజీ మంత్రివర్యులు సిద్దిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే హరీష్ రావు ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఈధర్నాలో పాల్గొన్నారు. ధర్నాలో భాగంగా ఆత్మకూరు(ఎం)మండల పార్టీ టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కూరెళ్ల తాజా మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొమ్ము నరేష్ జిట్ట నాగరాజు కూరెళ్ళ మణికుమార్ పాల్గొన్నారు.

# రైతుల కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధం

### -మాజీ మంత్రి పువ్వాడ


**తరంగాలు/ఖమ్మం జిల్లా** బ్యూరో ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందరికి అమలు చెయ్యాలనీ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కాంగ్రెస్ పై నిప్పులు చేరి గారు.రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మంచుకొండలో పువ్వాడ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం రైతుల కోసం తమ ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధమే అని,ఈ దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు పోరాడతామని పువ్వాడ స్పష్టం చేశారు.మొదటిగా ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు.అనంతరం రఘునాధపాలెం మండలం మంచుకొండ ప్రధాన రహదారి వద్ద పార్టీ పిలుపు మేరకు రైతు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. రుణమాఫీ ఆంక్షలు లేకుండా అందరికి అమలు చేయ్యాలని,లేని పక్షంలో ప్రజలే కాంగ్రెస్



మెడలు వంచుతారు అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణామాఫీ చిత్తశుద్ధి లేని రుణామాఫీ అని,ఎంత మందికి రుణామాఫీ ఇవ్వలో శాస్త్రీయంగా లేక్కలు లేకుండా చేశారన్నారు.రైతులు రుణాలు తీసుకుంటే పై ఉన్న వడ్డి చెల్లిస్తేనే రుణా మాఫీ అవుతుందని ఇప్పుడు అంటున్నారని మండిపడ్డారు. అనేక సంకేతిక కారణాలు అని చెప్పుకుంటూ కాలం వెల్లబుచ్చుతున్నారన్నారు.నాడు కేసీఆర్ చేసినప్పుడు లేని సాంకేతిక సమస్యలు ఇప్పుడు ఎలా వస్తున్నాయి అని ధ్వజమెత్తారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని, అడ్డగోలు ఆంక్షలు అర్థం లేని షరతులతో రైతులను మోసం చేస్తున్నారని పువ్వాడ అజయ్ మండిపడ్డారు.ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేకం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు వీరునాయక్, నాయకులు ఆర్జేసి కృష్ణ, బీరెడ్డి నాగచంద్ర రెడ్డి, మద్దినేని వెంకట రమణ, కూరకుల నాగభూషణం, గుత్తా రవి,కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, నాగేండ్ల కోటి,మోతరపు శ్రావణి, పగడాల శ్రీ విద్య,కూరాకుల వలరాజు,ధోన్ వాన్ సరస్వతి, దండా జ్యోతి రెడ్డి,కన్నం ప్రసన్న,దానాల శ్రీకాంత్, తోట వీరభద్రం, దేవభక్తిని కిషోర్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు తాజ్ మాజీ కార్పొరేటర్లు మచ్చ నరేందర్,కొప్పెర నర్సింహారావు,దడాల రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైలు గా పదోన్నతి పొందిన అధికారులు

### -అభినందించిన పోలీస్ కమిషనర్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లోని వివిధ పోలీస్ స్టేషన్లలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై) గా భాధ్యతలు నిర్వహిస్తూ ఎస్సైలుగా పదోన్నతి పొందిన వి. చంద్రశేఖర్ రావు, బి. పూల్లరావు, కె.నగేందర్ రావు తో పాటు హెడ్ కానిస్టేబుల్ గా భాధ్యతలు నిర్వహిస్తూ.... ఏఎస్సైలుగా పదోన్నతి పొందిన బి.భస్వనారయణ, టి. సూర్యచంద్రరావు లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# అమరవీరుల స్థూపం నుండి ఈడీ ఆఫీస్ వరకు ధర్నలో పాల్గొన్న బండ్రు శోభరాణి





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** ఏఐసీసీ పిలుపుమేరకు ఆదానిపై వ్యతిరేకంగా చేస్తూన్నా తెలంగాణ గన్ పార్క్ అమరవీర్ల స్తూపం నుండి ఈడి ఆఫీస్ వరకు ధర్నాలో పాల్గొన్న తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్పర్సన్ బండ్రు శోభారాణి.ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పోన్నం ప్రభాకర్,ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కురవి ఎస్సై ని కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**తరంగాలు /కురవి:** ఇటీవల బదిలీలో భాగంగా కురవి పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్ఐ జి సతీష్ ను కురవి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కురవి మండలంలో జరుగుతున్న అక్రమ వ్యాపారాలపై నిగా పెట్టాలని సూచించారు. అలాగే గంజాయి, గుట్కా, డ్రక్స్, మత్తు పానీయాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆవేరా మోహన్ రావు,కురవి మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తుకారం నాయక్, కురవి మండల యూత్ నాయకులు, కొర్ని అనిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెడద కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు దైద భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో గురువారం రోజు ప్రభుత్వ ఆదేశాల మేరకు నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా సర్వపల్లి గ్రామపంచాయతీలో మొక్కలు నాటి నీరు పోసి ప్రారంభించిన ఎంపిడిఓ రాములు నాయక్ ,తుక్కాపురం గ్రామంలో ఎంపీఓ జులూరు పద్మావతి, ఏపీఓ బోడిగే రమేష్ గౌడ్ ,ఈసీ సుంకరి శ్రీనివాస్ గౌడ్,ఆయాగ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ టీఏలు,ఏఫ్ఏలు, అంగన్వాడీ టీచర్లు, వీబీకేలు, ఆశాకార్యకర్తలు, గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పీపీ ఆర్ కన్వెన్షన్ లో బాల్రెడ్డి కూతురు వివాహానికీ హాజరైన కాసం వెంకటేశ్వర్లు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** ఘట్కేసర్ పీపీ ఆర్ కన్వెన్షన్ లో గురువారం జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బిజెపి మాజీ మండల అధ్యక్షులు కాయితి బాల్రెడ్డి కూతురు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూరనరసయ్య గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ , రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, యువ మోర్చాజిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, కర్రె ప్రవీణ్, జిల్లా నాయకులు బొట్టు కృష్ణ, ఏనుగు జితేందర్ రెడ్డి, సిద్దేశ్వర్, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పేరు మీద చెట్టు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**-ఎంపీడీవో రామకృష్ణ**

**పినపాక /తరంగాలు** మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో గురువారం అమ్మ పేరు మీద చెట్టు నాటే కార్యక్రమంలో భాగంగా చెట్ల మొక్కలు నాటుతున్నామని స్థానిక ఎంపీడీవో రామకృష్ణ అన్నారు.



ఈ సందర్భంగా ఎల్చిరెడ్డిపల్లి బృహత్ పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటిన అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 23 గ్రామపంచాయతీలకు సంబంధించి అమ్మ పేరిట మొక్కలు నాటడం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మహిళలు ప్రజలు ముందుకు వచ్చి చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో నాటిన మొక్కలలో ఏవైనా మొక్కలు చనిపోయి ఉంటే వాటికి రీప్లేస్ చేసి మొక్కలు నాటాలని అన్నారు. ఎక్కడైతే ఖాళీ స్థలాలు ఉంటాయో గుర్తించి మొక్కలను నాటాలని ,నాటిన ప్రతి మొక్కని రక్షించే బాధ్యత తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, సూపరెండెంట్ శ్రీనివాసరావు, ఏపీవో వీరభద్ర స్వామి, గ్రామపంచాయతీ సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు


## మాడ వీధులను నీటితో శుద్ధి చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నర్సింహ స్వామి ఆలయ మాడ వీధులను నీటితో శుద్ధి చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య. మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు సంకల్పం చేయడంతో ఆలయం అపవిత్రం అయిందని బీర్ల ఐలయ్య ఆలయ మాడవీధులను నీటితో శుద్ధి చేసారు. మాజీమంత్రి హరీష్ రావు యాదగిరిగుట్ట పర్యటన తరువాత కాంగ్రెసు పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.

# రైతు రుణమాఫీ ధర్నాకు హాజరైన మాజీమంత్రి టి హరీష్ రావు





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** పత్రిక విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ ప్రజాపాలన అని పోలీస్ రాజ్యం నడుతున్నాడు రేవంత్ రెడ్డి. రుణమాఫీ చేయాలని మా కార్యకర్తలు ధర్నాలు చేస్తుంటే బలవంతంగా అరెస్ట్ లు చేస్తున్నారు. జర్నలిస్టుల పైన కూడా కాంగ్రెస్ కార్యకర్తలు దాడులు చేస్తున్నారు.రేవంత్ రెడ్డి అడుగడుగునా మోసం చేస్తున్నాడు.రైతుల రుణం తీరిస్తా అన్నోడు ఇవ్వాళ రైతులతో రణం చేస్తున్నాడు. రుణమాఫీ కాలేదు అని అడిగితే కేస్ లు పెడుతున్నాడు.ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా. ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తావా. ఎన్ని కేస్ లు పెట్టిన రుణమాఫీ 100 శాతం చేసేదాక పోరాటం చేస్తాం. పోలీసులు చట్టం ప్రకారం నడుచుకోవాలి. ఆరు గ్యారంటీ లతో మొట్టమొదటి మోసం చేసిండూ. పార్లమెంట్ ఎన్నికల ముందు దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి 100 శాతం రుణమాఫీ చేస్తా అన్నాడు. కానీ ఇవ్వాళ మాట తప్పిండు.మాట తప్పి మోసం చేసిన రేవంత్ రెడ్డి లాంటి పాపాత్ముడిని క్షమించండి అని, యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామికి పూజలు చేసినం. తెలంగాణ ప్రజల మీద కరుణ చూపమని వేడు కున్నాము. సాక్షాత్తు యాదాద్రి స్వామిపై ఒట్టేసి పచ్చి మోసం చేసిండూ. రేవంత్ లాంటి దగుల్బాజి వ్యక్తి ని ఇప్పటివరకు చూడలేదు. మోసం చేసే నైజం రేవంత్ ది. దేవుళ్లను కూడా మోసం చేసిన ఘనుడు రేవంత్ రెడ్డి. మంత్రులు ఒక మాట, సీఎం ఒక మాట మాట్లాడుతున్నారు. ఏది నిజం ఏది అబద్ధం తేల్చాలి 54 శాతం రుణమాఫీ కాలేదు.దీన్ని బట్టి ఎవ్వరు రాజీనామా చేయాలి చెప్పు.రేవంత్ రెడ్డి బయటికి వచ్చి ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలి.దేవుళ్ళకు కూడా క్షమాపణలు చెప్పాలి. ఈ దివాళా కోరు ముఖ్యమంత్రి ని దేవుడు క్షమించు అని మిము పూజలు చేసినం.పాలకుడే పాపం చేసిండు. పాలకుడే పాపాత్ముడు అయ్యాడు. ఇప్పటివరకు అయిన రుణమాఫీ పై శ్వేతపత్రం విడుదల చేయాలి. రైతుల పాపం రేవంత్ కి తగులుతుంది. యాదాద్రి ఆలయం నుంచే మా యాత్ర మొదలుపెట్టిన ఆయన ఒట్టు వేసిన అన్ని ఆలయాలకు వెళతాంని భ0డారాన్ని బయటపెడతాము. దేవుణ్ణి కూడా మోసం చేసిన దగుల్బాజి రేవంత్ రెడ్డి. పాలన లేకుండా గారడి చేస్తున్నారు.పైగా మళ్ళీ నన్ను రాజీనామా చేయాలని అంటుండు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మందడి రామకృష్ణారెడ్డి, ఆయామండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర జిల్లా మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో మాజీ మంత్రి పువ్వాడ విస్తృత పర్యటన



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఖమ్మం నగరంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించారు.ప్రముఖ గ్రానైట్ వ్యాపారి వేముల రవి కుమారుడు పవన్ వివాహ మహెూత్సవానికి హాజరై వదువరులను ఆశీర్వదించారు.ఇటీవల మరణించిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అఫ్జల్ కుటుంబాన్ని పరామర్శించి అఫ్జల్ కి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు.కార్పొరేటర్ ముక్కాల కమల కుమారుడు రాజేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారి ఇంటికి వెళ్లి క్షేమ సమాచారం తెలుసుకున్నారు.టేకులపల్లికి చెందిన దొంగల నాగేశ్వరావు ఇటీవల మరణించగా వారి దశదిన హాజరై వారికీ నివాళులు అర్పించారు.ప్రకాష్ నగర్ కు చెందిన వేముల సాయికుమార్ (29)ఇటీవల మరణించగా సాయికుమార్ కు నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు.వారి కుటుంబాన్ని ఓదార్చి దైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మండల అధ్యక్షులు వీరు నాయక్,బచ్చు విజయ్ కుమార్,దేవభక్తుని కిషోర్,సాయి,గుత్తా రవి,పిన్ని కోటేశ్వరరావు,దొంతు సత్యనారాయణ,లక్ష్మణ్ నాయక్,తారాచంద్,శ్రీను,దడాల రఘు,తోట వీరభద్రం,దొంగల తిరుపతి రావు,పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో 35 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**-పంపిణీ చేసిన ఎంపీ ఎమ్మెల్యే**

**-లబ్ధిదారులకు 40లక్షల మేరకు లబ్ధి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : వైరా:** అనారోగ్య సమస్యలతో ప్రైవేటు, కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వైరా నియోజకవర్గంలో 35 మందికి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి బుధవారం పంపిణీ చేశారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ తో కలిసి క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. తద్వారా మొత్తం రూ.40 లక్షల మేరకు పేదలకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. తనవంతుగా వైరా నియోజకవర్గానికి తప్పక సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు కాంగ్రెస్లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి.. పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పై ప్రతిపక్ష పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మొద్దు

**-అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అమలు జరుగుతుంది**

**-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** రుణమాఫీ గురించి ప్రభుత్వం పై ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మొద్దన్నారు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు. .ఇప్పటికే 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. టెక్నీకల్ కారణం వల్ల రుణమాఫీ కానీ రైతులకు కూడా ఖచ్చితంగా రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాటలకే పరిమితం ఐయ్యిందని ఇప్పుడున్న ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నప్పటికీ బిఆర్ఎస్ పార్టీ పని గట్టుకుని అసత్య ప్రచారం చేస్తుందని మండిపడ్డారు.వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేసి రుణమాఫీ జరగని రైతుల వివరాలు సేకరిస్తున్నారని అన్నారు. తొందరలొనే అర్హులైన ప్రతి రైతుకు 2లక్షల రుణమాఫీ జరుగుతుందని ఎవరు కంగారు పడొద్దన్నారు.

## ఆంక్షలు లేకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

**-బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన**



**పినపాక /తరంగాలు** అర్హులైన రైతులందరికీ రుణమాఫీ పూర్తిచేయాలని బీఆర్ఎస్ పినపాక మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్టీ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాలా మంది రైతులు రుణమాఫీ కాకపోవడంతో ఆందోళన చెంది బ్యాంకులు, వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు.ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతుకూ రూ.2లక్షల వరకు రుణమాఫీ వర్తింపజేయాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరోసారి రైతులను మోసగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వాసు బాబు, సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ, మాజీ ఎంపీటీసీ కాయం శేఖర్, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ ఓ ఆర్ చట్టం ముసాయిదాపై జిల్లా కలెక్టర్ సూచనలు





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై సలహాలు సూచనలను అందజేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రెవిన్యూ అధికారులు, న్యాయవాదులు,నిపుణులతో నూతన రెవెన్యూ చట్టం-2024 ముసాయిదాపై వర్క్ షాప్ నిర్వహించారు.నూతన రెవెన్యూ చట్టం-2024 ముసాయిదా బిల్లు లో పేర్కొన్న అంశాలు,ఈ బిల్లు తీసుకురావడంలో గల ఉద్దేశ్యాన్ని జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారం కోసం నూతన రెవెన్యూ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని, దేశంలో వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమమైన భూ రికార్డుల నిర్వహణను పరిశీలించిన నిపుణుల బృందం నూతన రెవెన్యూ చట్టం- 2024 ముసాయిదా బిల్లును రూపొందించిందని తెలిపారు. నూతన చట్టం రూపకల్పనలో ప్రజలను విస్తృతంగా భాగస్వామ్యం చేయాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు, గురువారం వర్క్ షాప్ నిర్వహించినట్లు అన్నారు. భూ రికార్డుల నిర్వహణకు మెరుగ్గా ఉండే విధంగా ముసాయిదా బిల్లుపై రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు (రిటైర్డ్& సర్వీస్) తమ సూచనలను అందజేయాలని కలెక్టర్ కోరారు.నూతన రెవెన్యూ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు సూచనలు ఏమైనా ఉంటే వెంటనే రాతపూర్వకంగా కలెక్టరేట్ కార్యాలయానికి అందిస్తే, వాటిని ఒక నివేదిక రూపంలో సిద్ధం చేసి తుది చట్ట రూపకల్పన కోసం సీసీఎల్ఏ కు సమర్పిస్తామని కలెక్టర్ అన్నారు. వర్క్ షాప్ లో పాల్గొన్న రెవెన్యూ ఉద్యోగులు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు తమ సూచనలు సలహాలు తెలిపారు.గ్రామంలోని ఆబాది భూముల రికార్డులు అప్డేట్ చేయాలని, సాదా బైనమా భూముల రిజిస్ట్రేషన్ రుసుం వసూలు చేయాలని, పోజిషన్ కాలం ఉండాలని,అప్పిలేట్ అథారిటీ ఆర్డిఓ స్థాయిలో ఉండాలని వారు అన్నారు. సమగ్ర భూ సర్వే చేపట్టాలని వారు కోరారు. భూ రిజిస్ట్రేషన్ మార్పులు,సంబంధిత గ్రామంలో ప్రచారం చేయాలని వారు తెలిపారు. వారసత్వ ముటేషన్లు ఉచితంగా చేయాలని,రెవిన్యూ రికార్డులు రెవెన్యూ గ్రామాల వారిగా కాకుండా, గ్రామాల వారిగా చేపట్టాలని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులన్నిటిని పరిష్కరించాలని వారు తెలిపారు.నూతన ఆర్వోఆర్ చట్టం అమలు కోసం ప్రతి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,భూ సమస్యల అప్పిలేట్ అథారిటీ జిల్లా స్థాయిలోనే ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లాలోని తహసిల్దార్లు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ జిల్లాలో పలు గ్రామా పంచాయతీ ల సందర్శన



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**
గురువారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జూలూరుపాడు మండలం లోని గ్రామపంచాయతీలను సందర్శించారు. ముందుగా చింతల్ తండ గ్రామపంచాయతీలో మునగ మొక్కను నాటారు.ప్లాంటేషన్ లో భాగంగా మునగ మొక్కలు పంట వేసిన రైతు ముఖ్య దేవాను అభినందించారు. అనంతరం బేతాళపాడు గ్రామపంచాయతీ సందర్శించి ఇంకుడు గుంతల నిర్మాణం, అజోల్ల పెంపకం పరిశీలించిసంతృప్తి వ్యక్తం చేశారు. రేగళ్ల తండా గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాల భవనం పూర్తిస్థాయి రిపేరు చేయవలసి ఉన్నందున ప్రతి పాదనలు సిద్ధం చేయవలసిందిగా అధికారులు ఆదేశించారు. మాచినపేట తండా ప్రాథమిక పాఠశాల తనిఖీ చేసి పాఠశాల పైకప్పు కురుస్తున్నందున రిపేరు చేయించుటకు తగిన ప్రతిపాదన సిద్ధం చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మాచినపేట తండాలో ఇంకుడు గుంతలను పరిశీలించారు.అనంతరం కొమ్ముగూడెం గ్రామంలోని పశువుల ఆసుపత్రి భవనాన్ని తనిఖీ చేశారు. ఆస్పత్రి భవనం శిథిలవసలోనందున ప్రభుత్వానికి వెంటనే ప్రతిపాదనలు పంపి నిధులు మంజూరు కాగానే ప్రాతిపదికన ఆస్పత్రి భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జూలూరుపాడు ఎంపీడీవో, కొమ్ముగూడెం పశువైద్య ఉపకేంద్రం బానోత్ బద్దులాల్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై ఆలేరులో చేపట్టిన బారాస ధర్నా అట్టర్లి ప్లాప్

**-పట్టణ కాంగ్రెసు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో గురువారం రుణమాఫీపై భారత రాష్ట్ర సమితి చేపట్టిన రైతుల ధర్నా పూర్తిగా విఫలమైంది. ధర్నాలో రైతులు ఎవరూ రానందున ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలను జమ చేసి కూర్చోబెట్టడం జరిగింది. బారాస పిలుపుకు ఒక్క రైతు కూడా స్పందించకపోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద రైతులకు ఉన్న నమ్మకాన్ని చూపిస్తుంది. రైతులు లేక కార్యకర్తలను రైతులుగా చూపించి ధర్నా చేయడం విడ్డూరంగా ఉంది. కొన్ని టెక్నికల్ ఇష్యుల వల్ల రుణమాఫీ కానీ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నోడల్ ఆఫీసర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులు తీసుకుంటా ఉన్నది. అతి త్వరలోనే పూర్తిగా రుణమాఫీ చేస్తామని సంబంధిత శాఖ మంత్రి చెప్పడం జరిగింది. తమ ఉనికి కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జలడమే ధ్యేయంగా పెట్టుకున్న బారాస నాయకులు పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో పునర్ ఆలోచించుకోవాలి. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక బారాస నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై కూడా అక్కసు వెళ్ళగక్కడం వారి అవివేకం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీపై రైతులంతా రాష్ట్రవ్యాప్తంగా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈనాటి ఆలేరులో జరిగిన ధర్నా చూస్తే ఆలేరు నియోజకవర్గ బారాస కార్యకర్తల సమావేశంగా సాగింది. ప్రజల, రైతుల, సబ్బండ వర్గాల మద్దతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదని, ప్రజల ఆశీర్వాదంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అని అన్నారు.

# తెడ్ల శంకర్ కుమారుడిని ఆశీర్వదించిన నల్లమోతు భాస్కర్ రావు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణము నాగర్జున నగర్ కు చెందిన తెడ్ల శంకర్ కుమారుడి పెళ్లికొడుకు కార్యక్రమానికి మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు హాజరై కాబోయే నూతన వరుడిని ఆశీర్వదించారు. కార్యక్రమములో రైతు బంధు సమితి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస రెడ్డి, రైతు బంధు సమితి నల్లగొండ జిల్లా కమిటీ మాజీ సభ్యులు చౌగాని బిక్షం గౌడ్, మాజీ వైస్ ఎంపిపి అమరావతి సైదులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ట్రపసా కుత్బుల్లాపూర్ నూతన కమిటీ నియామకం

**కుత్బుల్లాపూర్ తరంగాలు**
తెలంగాణ గుర్తింపు పొందిన ఆఫరడ్డబుల్ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ గ్రేటర్ కుత్బుల్లాపూర్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. రంగారెడ్డి నగర్ లోని బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సుమారు 50 పాఠశాలల కరస్పాండెంట్లు వివిధ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘాలు కొందరు వ్యక్తుల కోసమే పనిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల యాజమాన్యాల ప్రయోజనాల కంటే వ్యక్తుల ప్రయోజనాలే పరమావధిగా సంఘాలు పనిచేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఇది ఏ ఒక్కరికి మంచిది కాదని ఈ పద్ధతులు మారాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తి పూజలతో సంబంధం లేకుండా కేవలం పాఠశాలల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కలిసికట్టుగా



ఉండేలా కొత్త సంఘాన్ని ముందుకు తీసుక పోదామని కరస్పాండెంట్లు సూచించారు. కొత్త సంఘం పాఠశాలల అభ్యున్నతి, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని ఇందుకు తగిన మార్గదర్శకాలను రూపొందించుకుందామని తీర్మానం చేశారు.

**నూతన అధ్యక్షులు గా వినోద్ జాదవ్**

తెలంగాణ గుర్తింపు పొందిన ఆఫరడ్డబుల్ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ గ్రేటర్ కుత్బుల్లాపూర్ అధ్యక్షులుగా వినోద్ జాదవ్, చైర్మన్ గా కొల వెంకటేష్ లను ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా దయాకర్, కోశాధికారిగా శ్రీశైలం లు ఎన్నికయ్యారు. త్వరలోనే పూర్తిస్థాయి కార్యవర్గాన్ని నియమిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాల కరస్పాండెంట్లు ఆంజనేయులు, గిరి, నరసింహులు, నందా రెడ్డి, భూపాల్ రెడ్డి, స్వరూప్ రెడ్డి, సిహెచ్ నరసింహులు గౌడ్, ప్రవీణ్ రెడ్డి, గడ్డమీది బాలరాజు,సొంటి రెడ్డి పున్నారెడ్డి, నరేందర్, కృష్ణ, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు జవాబుదారీగా మసులుకుంటేనే ప్రభుత్వాలకు మనుగడ

**-సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి. హరగోపాల్**

**-ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీసీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ఇందిరా పార్క్ వరకు భారీ ర్యాలీ, ధర్నా**






**తరంగాలు/హైదరాబాద్:**
ప్రజలకిచ్చిన హామీలను అమలు చేస్తూ, ప్రజలకు జవాబుదారీగా మసులుకుంటేనే ప్రభుత్వాలు మనుగడ కొనసాగించగలవని, ఇచ్చిన హామీలను విస్మరిస్తే ప్రజలు ప్రభుత్వాలను ,పాలకులను విస్మరిస్తారనే విషయాన్ని పాలకులు గుర్తుంచుకోవాలని సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ అన్నారు. గురువారం సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో "కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని" డిమాండ్ చేస్తూ వేలాది మంది తో సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ఇందిరా పార్క్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఇందిరా పార్క్ (ధర్నా చౌక్) వద్ద నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి. హరగోపాల్ మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలనిచ్చి అధికారంలోకి వచ్చిందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు. గత ప్రభుత్వాల వలే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని గుర్తు చేశారు.సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని పేద దళిత, గిరిజన ,బడుగు, బలహీన అణగారిన వర్గాల ప్రజలకు కనీసం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని దీంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, ఇళ్ల స్థలాలు, పక్క ఇండ్లు లేని అభాగ్యులు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలుకు పోనుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు మరింత ఉధృతం చేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనానికి సైతం వెనుకాడబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న,కేజీ రామచందర్, కే.రమ, కెచ్చల రంగారెడ్డి, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, వనమాల కృష్ణ, వి. ప్రభాకర్, ఆవుల వెంకటేశ్వర్లు, చంద్ర అరుణ,గడ్డం సదానందం,కే. సూర్యం, నంది రామయ్య, ఎస్.ఎల్.పద్మ, హన్మేష్, రాష్ట్ర నాయకులు సి.వై. పుల్లన్న, ఇఫ్టూ రామయ్య, కొత్తపల్లి రవి ,ఆవుల అశోక్ లు ప్రసంగించగా ప్రజాసంఘాల నాయకులు కే.ఎస్. ప్రదీప్, జూపాక శ్రీను, చిర్ర సూరి, ఎస్ నాగేశ్వరరావు, పెద్దింటి రామకృష్ణ, బి. నరసింహారావు, సాయి, ప్రవీణ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి






## డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
ఆలయ నియమ నిబంధనలకు విరుద్ధంగా రాజకీయపరమైన శుద్ధి కార్యక్రమం చేపట్టిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో పాటు మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ మండల మరియు పట్టణ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్ బందారపు బిక్షపతి మరియు నాయకులు ఎరుకల హేమేందర్ గౌడ్, గౌలికర్ రాజేష్, కాటబత్తిని ఆంజనేయులు, దుంభాల వెంకటరెడ్డి, గుండు నరసింహ లపై దేవాదాయ ధర్మాదాయ శాఖ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేయాలని నల్లగొండ డీసీసీబీ మాజీ చైర్మన్ డిమాండ్ చేశారు. గురువారం యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో స్టేషన్ హౌస్ ఆఫీస్ ఆఫీసర్ కి ఫిర్యాదు చేశారు. రేవంత్ రెడ్డి ఆగస్టు 15 తారీకు వరకు పూర్తి స్థాయిలో రాష్ట్రంలో రైతులు తీసుకున్న రుణాలు మాఫీ చేస్తానని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి పై ఒట్టు వేసినందుకు, పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయనందుకు తప్పుడు వాగ్దానాలను మన్నించాలని స్వామివారిని వేడుకోని సంకల్పించారు. చేసినందుకు ఆయనపై ఈవో ఫిర్యాదు చేయగా యాదగిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసినట్టు గుర్తు చేశారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు ఆలయ శుద్ధి కార్యక్రమం పేరిట ప్రభుత్వ విప్ ఐలయ్య తన అనుచరులతో శుద్ధి కార్యక్రమం చేపట్టడం కూడా దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనకు విరుద్ధమైనదన్నారు. వెంటనే హరీష్ రావు పై పెట్టిన కేసులను బీర్ల ఐలయ్య అతని అనుచరుల పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ బండి సంజయ్ దేవస్థానం ఉత్తర మాడవీధుల్లో తడిబట్ట స్నానం చేసి దేవునిపై ప్రమాణం చేస్తే మా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు. అలాంటిది ప్రజల బాగోగులను కోరుతూ హరీష్ రావు చేసిన సంకల్పంలో తప్పు పట్టడం కాంగ్రెస్ పార్టీకి సరైన పద్ధతి కాదన్నారు.

## రమావత్ పద్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణము ప్రకాష్ నగర్ కు చెందిన రమావత్ పద్మ (వయస్సు 44 సంవత్సరాలు) గత కొంతకలముగా అనారోగ్యంతో బాదపడుతూ మొన్న ఉదయం స్వర్గస్తులయినారు. 20 వ తారీఖు నాడు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అందుబాటులో లేకపోవటం వలన గురువారం వారి స్వగృహమునకు వెళ్ళి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ రైతు బంధు సమితి జిల్లా కమిటీ మెంబర్ చవగాని బిక్షం గౌడ్, మాజీ వైస్ ఎంపిపి అమరావతి సైదులు, పానుగోతు ఈశ్వర్ నాయక్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## నాటుదాం ఒక చెట్టు-అమ్మ పేరు మీద (ఏక్ పేడ్ మా కేనామ్)



**పర్వతగిరి తరంగాలు**
గురువారం రోజు ఎంపీడీఓ ఎం.శంకర్ నాయక్ వడ్లకొండ మరియు పర్వతగిరి గ్రామ పంచాయతీ లను సందర్శించారు. వడ్లకొండ గ్రామంలో పెద్దమ్మ గుడి ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. అలాగే పర్వతగిరి గ్రామంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి ఎస్ టీ హాస్టల్ రోడ్డుకు మొక్కలు నాటడం జరిగింది. మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా గురువారం రోజు నాటుదాం ఒక చెట్టు - అమ్మ పేరు మీద (ఏక్ పేడ్ మా కే నామ్) కార్యక్రమంలో భాగంగా మొక్కలు పెట్టించడం జరిగింది. అలాగే పర్యావరణ పరిరక్షణకు చేపట్టవలసిన చర్యలు, ప్లాస్టిక్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు రెండు గుంతల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించు కోవాలని మహిళా సంఘాల సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం. శంకర్ నాయక్ , ఏ పి ఓ సుశీల్ కుమార్, ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శులు సునీల్, రఘు, టీ ఏ గణేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ కార్యకర్తలు,వి యన్ ఎం లు, ఆశా కార్యకర్తలు, వివోఏ లు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి వేళ మహిళలకు ఫ్రీ జర్నీ అంటూ ప్రచారం

-స్పందించిన పోలీసులు




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాత్రి వేళ మహిళలకు ఫ్రీ జర్నీ అంటూ సోషల్ మీడియాలో, ఇంటర్నెట్ లో వ్యాప్తి చెందుతున్న విషయంలో వాస్తవం లేదంటున్నారు.రాచకొండ పోలీసులు. వివరాలను పరిశీలించిన రాత్రి10-00గంటల నుంచి ఉదయం 6-00 గంటల మధ్య పోలీసులకు ఫోన్ చేస్తే మహిళలను ఇంటివద్ద ఉచితంగా దించుతారనే ప్రచారాన్ని రాచకొండ పోలీసులు ఖండించారు. మహిళలు1091,7837018555 నంబర్ కు ఫోన్ చేస్తే స్థానిక పోలీసుల వాహనం వచ్చి తీసుకెళ్తుందీ అని కొందరు వాట్సాప్ లో ప్రచారం చేస్తున్నారు. ఈ మెసేజ్ తో తప్పు దోవ పట్టిస్తున్నారని, ఉచిత రవాణా సౌకర్యం పేరిట తప్పుడు ప్రచారం జరుగుతోందని పోలీసులు స్పష్టం చేసారు.

## శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదానం

-పుట్టినరోజు సందర్భంగా కార్యక్రమం నిర్వహించిన ప్రముఖ రంగస్థల కళాకారులు డాక్టర్ గుంటి పిచ్చయ్య





**తరంగాలు/ హుజూర్ నగర్ ప్రతినిధి:**
కోదాడ పట్టణంలో ఉన్న శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన. ప్రముఖ రంగస్థల కళాకారులు. డాక్టర్ గుంటి పిచ్చయ్య ఆశ్రమంలో ఉన్న మానసిక వికలాంగులకు తన పుట్టినరోజు సందర్భంగా. అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా గుంటి పిచ్చయ్య మాట్లాడుతూ. ఇలా నిరాదరణకు గురై మానసికంగా ఆరోగ్య పరిస్థితి సరిగా లేని చిన్నపిల్లల మధ్యల తన పుట్టినరోజు సందర్భంగా ఇలా అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు స్వీట్స్ పంపిణీ చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు.ప్రతి ఒక్కరు సామాజిక సేవ భావాన్ని కలిగి ఉండి తమ గృహాలలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా వారి వారికి అందుబాటులో ఉన్న ఇలాంటి ఆశ్రమాలను ఎంచుకొని కనీసం ఒక రోజైనా వారికి చక్కటి ఆహారాన్ని అందించి వారికి అండగా నిలవాలని అన్నారు. అలాగే స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు దాతలు దాతృత్వంతో ముందుకు వచ్చి సహకరించాలని ఇలాంటి ఆశ్రమాలకు ప్రభుత్వాలు కూడా సహాయ సహకారలందిచి అండగా నిలవాలి అన్నారు.ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులను పిచ్చయ్య కు శాలువా కప్పి పూల మాలలతో ఘనంగా సత్కరించారు.

## ఆదానీ కుంభకోణంపై హైదరాబాద్ ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ పిలుపు మేరకు, మల్లికార్జున ఖర్గే, కేంద్ర ప్రభుత్వం అదానీ కుంభకోణాన్ని కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ, హైదరాబాద్‌లోని ఈడి కార్యాలయం ముందు భారీ నిరసన నిర్వహించారు. ఈ నిరసనలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి , ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి , మంత్రులు, ఇతర ప్రముఖ నేతలతో పాటు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కూడా పాల్గొన్నారు. నిరసనలో సెబీ చైర్మన్ రాజీనామా చేయాలని, అదానీ కుంభకోణంపై పార్లమెంటరీ కమిటీ (జె పి సి) వేయాలని డిమాండ్ చేశారు.

## పర్వతగిరి ఎస్సైని కలిసిన మాజీ సర్పంచ్ అమడగాని రాజు



**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట :**
పర్వతగిరి సబ్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ ను స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో వడ్లకొండ మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జుట్టు కొండ చిన్న నరసయ్య,దాడి సదానందం,మార్త రమేష్, శ్రీరాముల శ్రీనివాస్, అమడగాని రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మార్నేని పరామర్శ



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట :**
వర్ధన్నపేట మున్సిపాలిటీ 9వ వార్డ్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొపతి అశోక్ తండ్రి దోపతి ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.గురువారం స్థానిక నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు వారి ఇంటికి వెళ్లి ఎల్లయ్య చిత్రపటానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన దాడి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించారు.వీరి వెంట మున్సిపాలిటీ చైర్మన్ అంగోతు అరుణ,వార్డు కౌన్సిలర్లు మంచాల రామకృష్ణ, అంగోత్ బిక్షపతి, భాస్కర్,పులి శ్రీనివాస్,ఎండీ అన్వార్,పాక సుజాత,కందుగుల రవి, విలాసారపు వెంకట్, షబ్బీర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్లకు ఆత్మీయ వీడ్కోలు

-నర్సంపేటకు డిప్యూషన్ పై వెళ్తున్న శ్యామ్ సుందర్, రజిత లకు ఘన సన్మానం



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్**
గత 12 సంవత్సరాల నుంచి ఎంజీఎం ఎస్.ఎన్.సి.యు ల్యాబ్ టెక్నీషియన్లు గా పనిచేసిన రజిత, శ్యామ్ సుందర్ ప్రస్తుతం తెలంగాణ డయాగ్నస్టిక్స్ (టీ.హబ్) నర్సంపేటకు డిప్యూషన్ పై వెళ్ళుతున్నారు.ఈ సందర్భంగా ఎస్.ఎన్.సి.యు .స్టాఫ్ రజిత,శ్యామ్ సుందర్ ను ఎస్.ఎన్.సి.యు. స్టాప్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పాల్గొని మాట్లాడుతూ వారు చేసిన సేవలు విలువైనవని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యువనేత మురళి మోహన్,సుధ,పృథ్వి రాజ్,రామా,సుధ రాణి, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్






### -ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ రేవంత్ సర్కార్ మోసం చేస్తుండన్నారు.చెప్పేది కొండంత చేసింది గోరంత మాత్రమే.. వందశాతం రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని నిలబెట్టుకోవాలని రాష్ట్రంలో కేవలం 40 శాతం మంది రైతన్నలకు కూడా పూర్తి స్థాయిలో అందని రుణమాఫీ.. అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలన్నారు.వెంటనే అందరికీ వ్యవసాయ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలన్నారు.అప్పటిదాకా ప్రభుత్వం పైన పోరాటం ఆగదన్నారు. నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ సకాలములో పూర్తి చేయాలి. మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు దర్నాకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం గురించి అసభ్యకరంగా మాట్లాడిన తీరును ఎండగడుతూ. తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలభిషేకం చేసి అనంతరం దర్నా కార్యక్రమం నిర్వహించారు. రైతు రుణమాఫీపై మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని,రైతులను మోసం చేయడం కాంగ్రెస్ కి కొత్తేమి కాదని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. రుణమాఫీ పై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రణం చేసేందుకు,అన్నదాతకు అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు మిర్యాలగూడ పట్టణంలోని ఆర్డీవో ఆఫీస్ దగ్గర నియోజకవర్గానికి చెందిన రైతులతో కలిసి రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ రైతులను ప్రజలు, ఆ దేవుళ్లను మోసం చేశారని, వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ సర్కార్ ఇప్పటి వరకు కేవలం పావలా వంతు కూడా మాఫీ చేయలేదన్నారు. ఒకవైపు రుణమాఫీ చేయకపోగా రైతుబంధు ఊసే ఎత్తడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రూ.49 వేల500 కోట్ల రుణాలు ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.40వేల కోట్ల రుణమాఫీకి అంచనా వేసిందని, క్యాబినెట్‌లో రూ.31వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు కేటాయించారని అన్నారు. అయితే ఇప్పటి వరకు రూ.17 వేల933కోట్లు విడుదల చేసినట్లు చెప్తున్న ప్రభుత్వం రైతుల ఖాతాల్లో మాత్రం రూ.7వేల500కోట్లు మాత్రమే వేసిందన్నారు. అంతేకాకుండా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రూ.31వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పి సాయంత్రం బ్యాంకర్స్ మీటింగ్‌లో మాత్రం రూ.7వేల500కోట్లు అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.ఇలా పూటకో మాట చెప్తూ రైతులను మోసం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. రుణమాఫీని తప్పుతోవ పట్టించాలనే ఆలోచనతో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను అసభ్యపదజాలంలో దూషిస్తున్నారని, బీఆర్ఎస్ నేతలను దూషించడమే సీఎం రేవంత్‌రెడ్డి ఏజెండా అని ఆయన విమర్శించారు. అంతేకాకుండా రుణమాఫీ చేశాం ఇక మాజీ మంత్రి హరీశ్‌రావు రాజీనామా చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతుంటే మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాత్రం రుణమాఫీ చేస్తున్నం రైతులు ఆందోళన చెందవద్దని చెప్తున్నాడని, ఇందులో ఎవరి మాట నమ్మాలని ఆయన ప్రశ్నించారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేసినందుకు క్షమాపణలు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతు రుణమాఫీ,రైతుబంధు ద్వారా లక్షా రెండు వేల కోట్లు పారదర్శకంగా రైతుల ఖాతాల్లో జమచేస్తుందని గుర్తు చేశారు.రేషన్ కార్డు,ప్రభుత్వ ఉద్యోగం,ఇన్కమ్ టాక్స్,పాస్ బుక్కులో పేర్లు లేవంటూ కుంటూ సాకులు చెబుతూ,కొర్రీలు..కోతలు పెట్టి అన్నదాతలను నిండా ముంచింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.బ్యా%శీ%కుల చుట్టూ..అధికారుల చుట్టూ రైతులు తిరగలేక అటు వ్యవసాయ పనులు చేసుకుంటూ ఆగమతున్నారని చెప్పారు.. నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు. నియోజకవర్గములో నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు తెచ్చిన నిధులు తప్ప ఒక లక్ష రూపాయలు అయిన తెచ్చి ఉంటే నేను దేనికైనా సిద్ధం అని తెలిపారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయములో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, డిసిఎంఎస్ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఉద్యమ నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి, మాజీ ఏఎంసి ఛైర్మన్ %a% వైస్ ఛైర్మన్ లు ధనావత్ చిట్టిబాబు నాయక్, బైర0 సంపత్, కుందూరు వీరకోటి రెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, మరియు రైతులు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు, రైతు విభాగం నాయకులు, మాజీ ఎంపిపి లు, మాజీ జెడ్పీటీసీ లు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, వార్డు అధ్యక్షులు, మహిళా నాయకులు, మాజీ ఏఎంసి డైరెక్టర్లు, బి ఆర్ ఎస్ విధ్యార్థి విభాగం నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జానపద కళాకారులను గుర్తించాలి

**-నంది అవార్డులు, గుర్తింపు కార్డు , హెల్త్ కార్డు ల తోపాటు కళాకారులకు ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేయాలి**

**-ఘనంగా తెలంగాణ ప్రజానాట్య మండలి ప్రపంచ జానపద దినోత్సవం**

**-ప్రధాన కార్యదర్శి పల్లే నరసింహ**




**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**

తెలంగాణ ప్రజానాట్య మండలి ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా తమ్మెర భవన్ లో జానపద కళాకారులు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి పల్లే నరసింహ హాజరై మాట్లాడుతూ.. జానపద కళాకారులకు నంది అవార్డులు ఇవ్వాలని, కళాకారులను గుర్తించి గుర్తింపు కార్డు , హెల్త్ కార్డు తో పాటు ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతరించిపోతున్న ప్రజా కళల్ని ప్రజా సాహిత్యాన్ని... జానపద ,పౌరాణిక, యక్షగానం,ఒగ్గు కథ, కోలాటం, ఒగ్గుడోలు, చిరుతల రామాయణ,గుసాడి, మధుర, ఆదివాసి గిరిజన సంస్కృతిని కాపాడుకోవాలని పాశ్చాత్య పోకడలో మన సంస్కృతిని బతికించుకోవాలని..ఆ బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నం లక్ష్మీనారాయణ, కేతరాజు ఉప్పలయ్య ,రేగుంట చంద్రశేఖర్ ,వరంగల్ జిల్లా ప్రదాన కార్యదర్శి దమేర కృష్ణ.వరంగల్ జిల్లా గౌరవ అద్యక్షులు గన్నార పు రమేష్ ,జిల్లా ఉపాధ్యక్షురాలు సుప్రియ, అముడల సుమలత,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాయపర్తి ఎస్సై కె. శ్రవణ్ కుమార్



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న పెద్దూరి పద్మ ఉపేందర్ దంపతుల ప్రథమ పుత్రుడు రాజేష్ రవళి ల వివాహ వేడుకకు రాయపర్తి ఎస్సై కే శ్రవణ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద గ్రామ మాజీ వార్డు సభ్యులు పెద్దగోని కవిరాజు, కస్తూరి అరుణ్, సట్ల అనిల్, సమ్మెట శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలి

**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**

జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ రూల్స్ పై ఆటోడ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుజిల్లాలోని ఆటో డ్రైవర్లు అందరూ ట్రాఫిక్ రూల్స్ ను పాటించి, సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆటోడ్రైవర్లందరికీ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఎస్పీ ఆదేశాలను జారీ చేశారు.పాల్వంచ,భద్రాచలం మరియు ఇల్లందు పట్టణాల్లోని ఆటో డ్రైవర్లకు ఈ రోజు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి పోలీసు అధికారులు పలు సూచనలను చేశారు.ఆటోలో ప్రయాణించే ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ,రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు.మద్యం సేవించి ఆటోలను నడపడం,నిర్లక్ష్యంగా రోడ్లపై ఇష్టానుసారంగా ఆటోలను నిలిపివేసి, ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఆటో డ్రైవర్లందరూ క్రమశిక్షణ కలిగి ఉండి తమ వాహనానికి సంబంధించిన అన్ని రకాల పత్రాలను ఎల్లప్పుడూ తమతోనే ఉంచుకోని,పోలీసు వారి జరిమానాలకు గురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు.డ్రైవర్ సీటు వెనక భాగంలో డ్రైవర్ పేరు మరియు ఫోన్ నెంబరును ప్రయాణికులకు కనిపించే విధంగా కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## రుణమాఫీపై ఆందోళన చెందవద్దు

**-పరికపల్లి శ్రీనివాస్**

**-2 లక్షల వరకు రుణమాఫీ చేసే భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది**

**-సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయ అధికారులను కలవాలి**

**-మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ**



**తరంగాలు /కొణిజర్ల /**

21 సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీలో ఆలస్యం జరిగిన రైతులకు రుణమాఫీ చేసే భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. రెండు లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఇప్పటికే విడతల వారీగా వారి ఖాతాలో డబ్బులు జమ చేశామని, మరల రైతులు రుణాలు తీసుకునేందుకు అవకాశం ఇచ్చేలా తమ ప్రభుత్వం బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశారనీ అన్నారు. కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయ ని,దీన్ని రైతులు గమనించాలని కోరారు. గత పదేళ్లలో రైతులు రుణమాఫీ పేరిట ఆగం అయ్యారని, ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీతో రైతులకు న్యాయం చేస్తుంటే దాన్నిచూసి ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం లాగా లక్ష రుణమాఫీకి ఐదేండ్ల సమయం తీసుకోలేదని, అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే ఇచ్చిన మాట తప్పకుండా రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేసిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రుణమాఫీ కానీ రైతులు అందోళన చెందవద్దని సంభందిత క్లస్టర్ వ్యవసాయశాఖ అధికారుల దగ్గరకు వెళ్లి పత్రాలను ఇస్తే వారు పరిశీలించిన తర్వాత రుణమాఫీ అవుతుందని అన్నారు.

## ఐదు విడతల కరువు భత్యం వెంటనే విడదల చెయ్యాలి

**-యాభై శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి ప్రకటించాలి**

**-పిఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ గఫార్**





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**

ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన ఐదు డిఏలను విడుదల చేస్తూ యాభై శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి ప్రకటించాలనీ పిఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ గఫార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో ప్రోగ్రసివ్ రికాగనైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం ప్రాథమిక సభ్యత్వం నమోదులో భాగంగా గురువారం చెన్నారం,నల్లబెల్లి ,ఉప్పరపల్లి,కట్రియాల, ఇల్లంద లోని ప్రాథమిక , ఉన్నత పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కరువు బత్యాలను వెంటనే విడుదల చేయాలనీ, 50 శాతం ఫిట్మెంట్ తో వేతన సవరణ చేయాలనీ డిమాండ్ చేసారు.అంతే కాకుండా పెండింగ్ లో ఉన్న జీపీఫ్. టి ఎస్ జి ఎల్ ఐ ఉపసంహరణలకు సంబందించిన బకాయిలు,మెడికల్ రీ ఇంబర్స్మెంట్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు వర్ధన్నపేట మండల అధ్యక్షులు నిమ్మ మనుజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# కార్యకర్తలను కంటిరెప్పలా కాపాడుకుంటా

**-జిల్లా ప్రజలు నా సొంత బిడ్డలు**
**- ఎవరికి ఆపద వచ్చిన నా తలుపు తట్టండి**
**-పినపాకలో జరిగిన సన్మాన సభలో పోదేం వీరయ్య ఆత్మీయ పలకరింపులు**



**పినపాక /తరంగాలు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు ఏ ఆపద వచ్చిన ఏ క్షణంలోనైనా తన ఇంటి తలుపు తట్టాలని, జిల్లా ప్రజలు నా సొంత బిడ్డలని, తన జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితం చేస్తానని.. తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి జిల్లా డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య అన్నారు. గురువారం పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పొదెం సన్మాన కార్యక్రమానికి, వీరన్న హాజరయ్యారు. తొలుత పినపాక సరిహద్దు దుగినెపల్లి నుండి కాంగ్రెస్ శ్రేణుల మధ్య ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వీరయ్య నివాళులర్పించారు. తదనంతరం భారీ కాన్వాయ్ తో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బయ్యారం క్రాస్ రోడ్ కు చేరుకుని, దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అక్కడినుండి క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మేళ తాళాలు, బాన సంచాల మోతల నడుమ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనా కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామనాథం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి పోదెం వీరయ్య మాట్లాడుతూ.. తనను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు ఎంతో ఆదరించారని, ఈ జిల్లా ప్రజలతో తనకెంతో అవినాభావ సంబంధం ఉందని, ప్రజలు ఏ క్షణమైనా ఆపదలో ఉంటే తన ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని అన్నారు. ఏ ఒక్కరికి కష్టం వచ్చినా తన సొంత బిడ్డలా కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా పెట్టుకొని, ప్రతి ఒక్కరం కష్టపడాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు లేనిదే ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రజాప్రతినిధులు ఎవరూ లేరని, ప్రతి ఒక ప్రజా ప్రతినిధి కార్యకర్తల సంక్షేమానికి పాటుపడాలని, ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి పేదవాడికి అదే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రామనాథం, పోదెం వీరయ్యను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సునీల్ కుమార్ భౌతికి దేహానికి నివాళులర్పించిన

**-బిజెపి నాయకులు,మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్**



**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**
వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 64 వ డివిజన్ పరిధిలోని మడికొండ గ్రామానికి చెందిన హన్మకొండ జిల్లా బిజెపి పార్టీ ఎస్టీ మోర్చా కార్యదర్శి దరావత్ సునీల్ కుమార్ గుండెపోటు తో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ వారి ఇంటికి వెళ్లి వారి పార్థివదేహం పై బిజెపి జెండా కప్పారు. అనంతరం పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరి వెంట బిజెపి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు , నవీన్, వినోద్, మహేందర్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# గీతాంజలి పాఠశాలలో బోనాల వేడుకలు

**-ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన**

**బాలానగర్ తరంగాలు**
బాలనగర్ మండల కేంద్రంలోని గీతాంజలి ఉన్నత పాఠశాలలో గురువారం బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన పోతురాజు తదితర నృత్యాలు అలరించాయి. అంతేకాకుండా పాఠశాల విద్యార్థినులు అందంగా అలంకరించిన బోనాలను నెత్తిపై పెట్టుకుని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. సంస్కృతి సాంప్రదాయాలను, ప్రజలు ఆచరిస్తున్న ఆచార్య వ్యవహారాలను నేటి తరానికి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉందని పాఠశాల చైర్మన్ తదితరులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తో పాటు ప్రిన్సిపల్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# చుక్క నీరు చేరలేదుపరిహారం రాలేదు

**-సీతారామ ప్రాజెక్ట్ లింక్ కెనాల్ భూ నిర్వాసితులకు మంత్రి తుమ్మల ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి**
**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**తరంగాలు/ఖమ్మంజిల్లా బ్యూరో ఖమ్మం:**
ఏన్కూరు:సీతారామ ప్రాజెక్టు పంపు హౌజ్ లు ఆగస్టు 15 ప్రారంభం చేసిన సాగర్ లింక్ కెనాల్ కు ఒక చుక్క నీరు చేరలేదని భూ నిర్వాసితులకు పరిహారం రాలేదు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం తెలంగాణ రైతు సంఘం బృందం లింక్ కెనాల్ ను పరిశీలన చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బానోతు బాలాజీ మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ పనులు పూర్తి కావడానికి మరో రెండు సంవత్సరాలు పైగా సమయం పడుతుంది అని అప్పటి వరకు పూర్తి అయిన కాలువలు ద్వారా సాగర్ ఆయకట్టు పరిధిలో కొన్ని మండలాల్లో సాగు భూములకు నీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువ ను ఏన్కూరు మండలం సాగర్ కాలువ హైడ్ రెగ్యులేటరీ వద్ద అనుసంధానం చేయుటకు లింక్ కెనాల్ 8 కిలోమీటర్ల నిర్మాణం చేయుటకు సంకల్పించి భూ సేకరణ గేజిట్ నోటిఫికేషన్ లేకుండా పరిహారం అవార్డు ప్రకటించకుండా పనులు ప్రారంభం చేసింది అన్నారు. రైతులు కాలువలు నిర్మాణం పై అభ్యంతరం వ్యక్తం చేశారు ఉద్యమం ప్రారంభం కావడం తో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ చూపి రైతులకు సరైన నష్టపరిహారం అందించే హామీ ఇచ్చారు, ఆగస్టు లో సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి చేతులు మీదుగా పరిహారం అందిస్తామని మాట ఇచ్చారు. జిల్లా లో సీనియర్ మంత్రి తుమ్మల పై ఏన్కూరు ప్రాంత రైతులకు ఉన్న గౌరవం తో భూమి పరిహారం అందించకుండనే కాల్వలు నిర్మాణం కు రైతులు పూర్తిగా సహకరించారు కానీ ముఖ్యమంత్రి ఆగస్టు 15 ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించి సీతారామ ప్రాజెక్టు పూసు గూడెం పంపు హౌజ్ ప్రారంభం చేసి వైరా నియోజకవర్గ కేంద్రం లో సాగు కు జీవం రైతుకు ఊతం సభ లో పాల్గొన్న లింక్ కెనాల్ భూ నిర్వాసితులకు పరిహారం పై ఏలాంటి స్పష్టత ఇవ్వలేదు అని రాంబాబు, బాలాజీ అన్నారు.ఏన్కూరు మండలం లో హిమామ్ నగర్ , ఏన్కూరు రేపల్లె వాడ జూలూరుపాడు మండలం లో వినోబా నగర్ లో రెండు పంటలు పండి అధిక దిగుబడులు వచ్చిన సారవంతమైన భూములు లింక్ కెనాల్ కోసం 100 ఎకరాలు భూ సేకరణ జరిగింది అని ఎకరాకు బహిరంగ మార్కెట్ ధర ప్రకారం ఏభై లక్షల రూపాయలు పరిహారం అందించాలి అని కోరారు, పామ్ ఆయిల్ తోటలు కాల్పోయిన రైతులకు నాలుగు సంవత్సరాల పెంచిన తోట లో ఒక చెట్టు కు 2001 చట్టం ప్రకారం మూడు, నాలుగు వందల రూపాయలు పరిహారం లెక్క వేయడం సరికాదని ఒక ఎకరం విస్తీర్ణంలో 57-60 పామాయిల్ మొక్కలు పెంచడం జరుగుతుంది నాలుగు సంవత్సరాల కౌలు ఎకరాకు ఒక లక్ష ఇరవై వేల రూపాయలు అవుతుంది మొక్కు రెండు వేల కౌలు ఖర్చు, ఎరువులు పురుగుమందులు కూలీల, సాగు నీరు నాలుగు సంవత్సరాల ఖర్చు కలిపి అదనంగా మూడు రేట్లు కలిపి పామాయిల్,ఇతర పండ్ల తోటలు పరిహారం అందించాలి అని రాంబాబు బాలాజీ డిమాండ్ చేశారు భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించాలి అని లేకపోతే రైతు ఉద్యమం తప్పదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దోంతిబోయిన నాగేశ్వరరావు రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తమ్మినేని వెంకటయ్య,గుండా సత్యనారాయణ రెడ్డి రేపల్లె వాడ మాజీ ఎంపిటిసి భూక్యా లక్ష్మా, గార్లఒడ్డు సోసైటి వైస్ చైర్మన్ రేగళ్ళ తిరుమల రావు, ఇంజం వేణు,ఇటికాల లెనిన్ రాయమాధరం మాజీ సర్పంచ్ కోడెం బిక్షం, నామా కృష్ణారావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభత్వానికి రుణమాఫీ ఎంత అయ్యిందో తెలుసా..?

**-మొత్తం రుణమాఫీ చేశామని సీఎం డ్యాన్సులు చేస్తారు....**
**-ఇంకా రుణమాఫీ పూర్తి కాలేదని మంత్రులు చెప్తారు...**
**-పొంతనలేని మాటలతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...**
**-కాంగ్రెస్ మెడలు వంచి రుణమాఫీ చేయిస్తాం....**
**-రుణమాఫీ అయ్యేంతవరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం ఆగదు**
**-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**తరంగాలు ప్రతినిధి /పరకాల:**
రైతు రుణమాఫీపై మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని,రైతులను మోసం చేయడం కాంగ్రెస్ కి కొత్తేమి కాదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.రుణమాఫీ పై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రణం చేసేందుకు,అన్నదాతకు అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు పరకాల పట్టణంలోని అంబెద్కర్ సెంటర్లో పరకాల,నడికూడా మండలాలు,పరకాల పట్టణానికి చెందిన రైతులతో కలిసి రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేశారు.కాంగ్రెస్ ఎన్నికల్లో చెప్పింది 40 వేళా కోట్లు,ఎస్ ఎల్ బి సి లో చెప్పింది 49 వేల 500 కోట్లు,కేబినెట్ లో చెప్పింది 30 వేల కోట్లు,మొన్న ప్రకటించింది 17900 కోట్లు,కానీ ఇప్పటివరకు రైతులకు చేరింది కేవలం 7500 కోట్లు మాత్రమేనని తెలిపారు.ముందు చెప్పిన రైతుల లెక్క మాత్రం 47 లక్షలు రుణమాఫీ చేసింది మాత్రం 17934 కోట్లు 22 లక్షల రైతులకు మాత్రమే..మిగతా రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి మొత్తం రుణమాఫీ చేశామని డ్యాన్సులు చేస్తారు,ఇంకా రుణమాఫీ పూర్తి కాలేదని మంత్రులు చెప్తారు.ఈ పొంతనలేని మాటలతో రైతులను మళ్ళీ మోసం చేయాలని చూస్తే రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఇప్పటికే రైతుబంధు ఎగ్గొట్టారు,అదే తరహాలో రుణమాఫి కూడా ఎగ్గొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదటి సారి చేసిన లక్ష రుణమాఫీలోనే 35 లక్షల మంది రైతులకు 17 వేల కోట్లు మాఫీ చేసింది.మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీకి 18 వేల కోట్లు మాత్రమేనా అని ప్రశ్నించారు.ఈ ఒక్క మాట చాలు కాంగ్రెస్ చేసిన మోసం ఏంటో చెప్పడానికి.బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతు రుణమాఫీ,రైతుబంధు ద్వారా లక్షా రెండు వేల కోట్లు పారదర్శకంగా రైతుల ఖాతాల్లో జమచేస్తుందని గుర్తు చేశారు.రేషన్ కార్డు,ప్రభుత్వ ఉద్యోగం,ఇన్కమ్ టాక్స్,పాస్ బుక్కులో పేర్లు లేవంటూ కుంటూ సాకులు చెబుతూ,కొర్రీలు..కోతలు పెట్టి అన్నదాతలను నిండా ముంచింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.బ్యాంకుల చుట్టూ..అధికారుల చుట్టూ రైతులు తిరగలేక అటు వ్యవసాయ పనులు చేసుకుంటూ ఆగమతున్నారు.రైతు భరోసాను ఎత్తగొట్టి రైతు రుణమాఫీ పేరుతో రేవంత్ రెడ్డి చేసిన డ్రామా పేలయ్యింది.కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ రైతన్నలు తిరగబడటానికి సిద్ధంగా ఉన్నారు.రేపటి నుండి కాంగ్రెసోళ్లు ఊళ్ళల్లో తిరగలేని పరిస్థితి ఉన్నటుందన్నారు.అసలు ఈ ప్రభత్వానికి రుణమాఫీ ఎంత అయ్యిందో తెలుసా..? లేదా..?.ఇప్పటికైనా ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షలు రుణమాఫీ అయ్యేదాకా ఆగేది లేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ మెడలు వంచి రుణమాఫీ చేయిస్తాం.స్థానిక ఎమ్మెల్యే గారికి నియోజకవర్గ రైతులపైన నిజంగా ప్రేమ ఉంటే నియోజకవర్గంలో ఇంకా రుణమాఫీ కానీ రైతుల జాబితా సిద్ధం చేసి వెంటనే రుణమాఫీ చేయించాలని సూచించారు.

# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా చంటి ముదిరాజ్

**-నియామక పత్రాన్ని అందజేసిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్**



**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**
సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా చంటి ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. గురువారం సిద్దిపేట లోని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ చంటి ముదిరాజ్ కు నియామక పత్రాన్ని అందజేశారు.గతంలో చంటి ముదిరాజ్ ఇదే సంస్థలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో అవగాహన సదస్సులు పెడుతూ ప్రజలను, విద్యార్థులను చైతన్య పరుస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నుండి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు, జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు కు కృతజ్ఞతలు తెలిపారు. సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికా రులపై చర్యలు తీసుకుంటుందన్నారు.సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,నంగునూరు మండల అధ్యక్షులు అశోక్ యాదవ్,గుండెల రాయుడు,బోదాస్ జగన్, ఎం.డి మున్న,జి.భాను ప్రసాద్, వెంకటేష్ యాదవ్,నమిండ్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

**-ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**తరంగాలు ప్రతినిధి /జఫర్గడ్:**
మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జఫర్గడ్ మండలానికి చెందిన 59మంది లబ్ధిదారులకు 59లక్షల 6వేల 844 రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను, 26 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 6 లక్షల 68 వేల 500 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్రం పైన ఏడు లక్షల కోట్ల అప్పు ఉండి, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పేద ప్రజలకు నష్టం జరగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలియజేశారు. సెప్టెంబర్ మాసంలో గ్రామపంచాయతీలకు నిధులతో పాటు, రైతు భరోసానిధులు విడుదల చేసే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. రాజకీయలకు అతీతంగా నిరుపేదలకు త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లతో పాటు రేషన్ కార్డులను అందించ బోతున్నామని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా అందించినట్లు తెలియజేశారు. త్వరలోనే ఆ మంజూరు రాబోతుందని స్పష్టం చేశారు. ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్ రోడ్లకు సంబంధించి 200 కోట్లు మంజూరు కాబోతుందని తెలిపారు. జఫర్గడ్ మండల కేంద్రంలో 4 లైన్ల రోడ్డుతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు. 50 కోట్ల రూపాయలతో సమీకృత గురుకుల విద్యాలయ క్యాంపస్ ను మండలంలోనే నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామన్నారు. నియోజకవర్గంలో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందించడమే నా లక్ష్యం అన్నారు. అధికారులు ఎవరైనా ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తే నా దృష్టికి తీసుకు రావాలని, వారి పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పాలన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఐలయ్య, మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజీ జెడ్పిటిసి బేబీ శ్రీనివాస్, జిల్లా నాయకులు రాజేష్, నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ అన్న బిక్షపతి మారపల్లి బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య కాంగ్రెస్ నాయకులు బాబు సంపత్ రెడ్డి యాదగిరి మొగిలి యాకయ్య అశోక్ అనిల్ డానియల్ ఎమ్మార్వో ఎంపీడీవో సుమన్ మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణ మాఫీ అమలు చేయాలి

**-జిల్లా కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ధర్నా**
**-సొంత పార్టీ ఎమ్మెల్యే కు ఋణ మాఫీ ... అసలైన రైతులకు షరతుల టోపీ..**
**-ఋణ మాఫీ చేస్తామని నమ్మబలికి... రైతుల జీవితాలను బలిచేస్తున్నారు**
**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి**



**తరంగాలు ప్రతినిధి /భూపాలపల్లి:**
బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్,భూపాలపల్లి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి కాంగ్రెస్ రైతు ఋణ మాఫీపై రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ.ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రైతులందరికీ తక్షణమే రూ.2 లక్షల ఋణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఋణ మాఫీ చేయమంటే బ్యాంక్ ఆధార్ లింక్ కాలేదని,ఆధార్,ఫోన్ లింక్ కాలేదని కల్లబొల్లి కబుర్లు చెప్పుకుంటూ దాటేస్తున్నారని మండిపడ్డారు. ఉద్యోగస్తులకు,రేషన్ కార్డు లేనివారికి, ఐటీ కట్టే వారికి రైతు ఋణ మాఫీ లేదని షరతులు వర్తిస్తాయి అంటున్న కాంగ్రెస్ నాయకులు, కానీ వారి ఎంఎల్ఏ, ఎంపీ లకు మాత్రం చాలా పేదవారు అని వాళ్ళకి రూ.2 లక్షల ఋణ మాఫీ చేస్తారని పేర్కొన్నారు.సొంత పార్టీ ఎంఎల్ఏ లకు ఋణ మాఫీ అసలైన రైతులకు షరత్తులతో టోపీ అంటూ ఎద్దేవా చేశారు. ఇప్పటి వరకు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను అరకొర చేస్తూ మేము ఇచ్చిన మాట అమలు చేశామని బీరాలు పలుకుతున్నారని అన్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు అమలు చేయాలని లేదంటే ప్రజల పక్షాన నిలబడి హామీలు అమలయ్యే వరకు పోరాటం చేస్తామని చెప్పారు. రైతు ఏడ్చిన రాజ్యం...ఎద్దు ఏడ్చిన సేద్యం ...బాగు పడదని హెచ్చరించారు.ఋణ మాఫీ చేస్తామని నమ్మ బలికి రైతుల జీవితాలను బాలిచేస్తున్నారు అని వాపోయారు..ఇకనైనా రైతులందరికీ న్యాయం చేస్తూ రూ.2లక్షల ఋణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారం సరికాదు

**- రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**
**- అర్హులైన రైతులకు తప్పకుండా రుణమాఫీ చేస్తాం...**
**- పదేళ్లలో ఏనాడూ రైతుల గురించి మాట్లాడని కేటీఆర్ కు రైతు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదు**
**-విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**తరంగాలు :భూపాలపల్లి:**
రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారం సరికాదని, 8 నెలల ప్రజాపాలనలో ప్రభుత్వానికి వస్తున్న మంచిపేరును చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ దొంగ ధర్నాలు, దీక్షలు, రాస్తారోకోలు చేస్తుందని, ప్రజలెవరూ మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం తగదని, రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన రైతులకు తప్పకుండా రుణమాఫీ చేస్తామని చెప్పారు. పదేళ్లలో ఏనాడూ రైతుల గురించి మాట్లాడని కేటీఆర్ కు రైతు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదని, ధర్నాలు, రాస్తారోకోలు చేయాలనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్నప్పుడు ఏం చేయలేనివారు అధికారం కోల్పోయిన తర్వాత రైతులను ఆందోళనకు గురిచేసి లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికలల్లో ప్రజలు బీఆర్ఎస్ కు గుండు సున్నా వేశారని, ఇప్పుడు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో డబుల్ సున్నాలు వేస్తారని ఎద్దేవా చేశారు. వరంగల్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షణ రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి మొత్తం మూడు విడతలతో ప్రభుత్వం రుణమాఫీ చేసిందని తెలిపారు. చిన్న చిన్న పొరపాట్లతో కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, అటువంటి రైతుల నుండి ఫిర్యాదు తీసుకుని క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు పరిశీలిస్తున్నారని తెలిపారు. త్వరలోనే రైతులందరికీ కూడా రుణమాఫీ ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కౌన్సులర్లు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఉన్నారు.

# ప్రజా సమస్యలపై యువగళం



**కూకట్ పల్లి తరంగాలు**
గత నెల రోజులుగా కేపీహెచ్బీ నాలుగు వ ఫేస్ మసీదు బ్యాక్ సైడ్ గల్లీలో వరదగా పారుతున్న డ్రైనేజ్ ని కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం బి బ్లాక్ మహిళా ప్రెసిడెంట్ సంధ్యారాణి, ఎస్సీ ఎస్టీ ప్రెసిడెంట్ బాబ్జి కుమార్ నాలుగు వ ఫేస్ కాలనీ డ్రైనేజ్ సమస్యల గురించి తెలియజేయగా,బండి రమేష్ గ ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో గత ఆదేశాలను అనుసరిస్తూ, వెంటనే స్పందించిన కూకట్ పల్లి కాంగ్రెస్ యువ నాయకులు గాదె శివ చౌదరి, బచ్చు మల్లి ఈ వరద మసీద్ బ్యాక్ సైడ్ గల్లీ నుంచి వరదగా పారుతూ ఎల్ఐజి ఫ్లాట్స్ వెంచర్ 2 వరకు రోడ్లపై ప్రవహించడం జరుగుతుంది అని . వర్షాలు, దోమల కారణంగా ఇప్పటికే విష జ్వరాలతో బాధపడుతున్న ప్రజలు. వాసన వెదజల్లుతూ ప్రవహిస్తున్న ఈ డ్రైనేజీ వరద వలన ప్రజలు ఇంకా భయాందోళనలకు గురవుతున్నారని తెలియజేయడం జరిగింది అని తెలిపారు. తదుపరి జిహెచ్ఎంసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యను అరగంటలో పరిష్కరించి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం కలిగించారు. కూకట్ పల్లి కాంగ్రెస్ యువ నాయకులు గాదె శివ చౌదరి, బచ్చు మల్లి పై కెపిహెచ్బి 4ఫేస్ కాలనీవాసులు. యువ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసిన కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి



**శేరిలింగంపల్లి తరంగాలు**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు నుండి తులసి వనం వరకు రూ. 30 లక్షల రూపాయల అంచనావ్యయం తో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల ట్రాఫిక్ సమస్య నేటితో తిరునని, ప్రజల సౌకర్యార్థం ,ప్రజావసరాల దృష్ట్యా ,మెరుగైన జీవన ప్రమాణాల కోసం , ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుంది అని, రద్దీ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, రోడ్డు విస్తరణ పనులు నాణ్యత ప్రమాణాల తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు. అదేవిధంగా రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది. రోడ్డు విస్తరణ వలన ట్రాఫిక్ తగ్గి ,సమయం , వాహనాల ఇంధనం తగ్గునని,ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగినది. రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ తగ్గించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి అనేక ఫ్లై ఓవర్ లు, రోడ్లు,లింక్ రోడ్లు పూర్తి చేశారని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానాని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈ ఈ గోవర్ధన్ గౌడ్ ఎ ఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్, శివరాజ్ గౌడ్, చినోళ్ళ శ్రీనివాస్, సంతోష్ బిరాదర్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంబేద్కర్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వంగూరి రాంచంద్రయ్య జన్మదిన వేడుకలు



**బాలానగర్ తరంగాలు**
బాలనగర్ మండలం లోని అంబేద్కర్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వంగూరి రాంచంద్రయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పెద్దయిపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి ఆరేళ్ల యాదయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా కొత్త కాపు వెంకట్ రెడ్డి, ఎస్సై తిరుపజి మండల బీ ఆర్ ఎస్ యువత అధ్యక్షులు సుప్ప ప్రకాష్ సంఘం నాయకులు పాల్గొని జన్మదిన వేడుకను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నేరెళ్లపల్లి యాదయ్య, జమీర్ పాషా మాజీ కోఆప్షన్ నెంబర్, కళ్లెం మల్లేష్, ఉడిత్యాల మహేష్, కొండకల్ల విష్ణు, మండల కోశాధికారి మండల నాయకులు వస్పూల యాదయ్య, పెద్దోని రవి, గాలిగూడం యాదయ్య, వంగూరి శ్రీను, బి లింగం, జగన్, ప్రచార కార్యదర్శి కృష్ణ, ప్రేమ్ కుమార్, మొల్గర శ్రీకాంత్, గాలిగూడ కృష్ణ, ఎం. శ్రీకాంత్, వివిధ గ్రామాల నుండి రాజకీయ పార్టీల నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

MOVIES TIME

శుక్రవారం 23, ఆగష్టు 2024

తరంగాలు
Tharangalu Daily News Paper

# చీరలో మిల్కీ బ్యూటీ గ్లామర్ బ్లాస్ట్




స్టార్ హీరోయిన్ తమన్నా సౌత్ మరియు బాలీవుడ్ పరిశ్రమల్లో మంచి క్రేజ్ ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. కథానాయికగా ఎన్నో సక్సెస్‌ఫుల్ సినిమాలు చేసిన ఆమె గత కొంతకాలంగా స్పెషల్ సాంగ్స్ తోనూ ప్రేక్షకులను అలరిస్తోంది. తనకు ఉన్న గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ స్కిల్స్ తో ఏ సినిమాలో ఐటెం సాంగ్ చేసినా, సినిమా హిట్ అయ్యే అవకాశం పెరుగుతుందని అనిపిస్తుంటుంది.కెరీర్ మొదట్లోనే, బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటించిన 'అల్లుడు శీను' చిత్రంలోని "లబ్బర్ బొమ్మ" పాటలో తన డ్యాన్స్ తో ప్రేక్షకులను ఎట్రాక్ట్ చేసింది. తర్వాత "జై లవకుశ", "గని", "స్పీడున్నోడు" వంటి చిత్రాలలో చేసిన స్పెషల్ సాంగ్స్ కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షించాయి. అయితే, ఆ మధ్య విడుదలైన సూపర్ స్టార్ రజినీకాంత్ "జైలర్" సినిమాలోని "నువ్వు కావాలయ్యా" పాటలో తమన్నా గ్లామర్ షోతో మరోసారి తన ప్రత్యేకతను చూపించింది. ఈ పాటకు వచ్చిన సక్సెస్ సినిమాకు ముందస్తు హైప్ ను పెంచడంలో కీలక పాత్ర పోషించింది. అంతే కాదు, తమన్నా పెంచిన గ్లామర్ డోస్ వల్ల పాట ట్రెండింగ్ లో నిలిచింది. తాజాగా తమన్నా మరో స్పెషల్ సాంగ్ తో సందడి చేసిన విషయం తెలిసిందే. ఈసారి బాలీవుడ్ లో స్త్రీ 2 మూవీలో "ఆజ్ కా రాత్" అనే స్పెషల్ సాంగ్ లో చిందులేసింది. 2018లో విడుదలైన 'స్త్రీ' మూవీలో నోరా ఫతేహి ఐటెం సాంగ్ చేస్తే, ఇప్పుడు సీక్వెల్ లో తమన్నా గ్లామర్ తో అదరగొట్టింది. ఇక సోషల్ మీడియాలో కూడా అమ్మడు తన గ్లామర్ తో ట్రెండ్ అవుతోంది. రీసెంట్ గా ఫొటో షూట్ లో అమ్మడు చీరలో మాయ చేసేసింది. ఒక స్టిల్ లో చీరకొంగు పై అలా నీళ్ళు చల్లుతూ కనిపించింది. గతంలో ఎన్నోసార్లు గ్లామర్ స్టిల్స్ ఇచ్చిన అమ్మడు ఈ రేంజ్ లో మ్యాజిక్ చేయలేదని కొందరు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ప్రస్తుతం తమన్నా పలు చిత్రాలలో నటిస్తూ, స్పెషల్ సాంగ్స్ తోనూ దూసుకెళ్తోంది. అయితే, గ్లామర్ సాంగ్స్ కన్నా కొత్త కథాంశాలున్న చిత్రాల్లో నటనకు ప్రాధాన్యత ఇస్తే, ఆమె కెరీర్ మరింత మెరుగ్గా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

# ఓవర్ నైట్‌లో బ్యూటీ తలరాతే మారిపోయింది



ఇమాన్వీ ఇస్మాయిల్... మొన్నటి వరకు ఈ పేరు పెద్దగా ఎవరికీ పరిచయం లేదు. అయితే ఒక్క ఫొటోతో ఈ బ్యూటీ తలరాతే మారిపోయింది. ఓవర్ నైట్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది. ప్రభాస్, హనురాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమాలో ప్రభాస్‌కు జోడిగా.. ఇమాన్వీ ఇస్మాయిల్ నటిస్తోన్న విషయం తెలిసిందే. అప్పటి వరకు కేవలం యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లకు మాత్రమే పరిమితమైన ఈ బ్యూటీపై ఒక్కసారిగా ఇండస్ట్రీ దృష్టి పడింది. సీతారామం చిత్రంతో మృణాల్‌ను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసిన హను రాఘవపూడి, ఇప్పుడు మరో బ్యూటీని ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాడు. ఇటీవల సినిమా పూజా కార్యక్రమంలో ప్రభాస్‌తో దిగిన ఫొటోతో ఇమాన్వీ ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఒక్కసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ బ్యూటీ ఫాలోవర్ల సంఖ్య ఏకంగా లక్ష మంది ఫాలోవర్లు పెరిగిపోయారు. దీంతో ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ బ్యూటీ గురించే చర్చ నడుస్తోంది. ఇంకా సినిమా షూటింగ్ కూడా ప్రారంభమవ్వకముందే ఇమాన్వీకి ఆఫర్లు క్యూ కడుతున్నాయని తెలుస్తోంది. బడ నిర్మాతాలు తమ తదుపరి చిత్రాల్లో హీరోయిన్‌గా ఇమాన్వీని తీసుకోవడానికి అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారని తెలుస్తోంది. అయితే ప్రభాస్‌తో సినిమా పూర్తయ్యేంత వరకు మరో సినిమాకు అంగీకరించకూడదని దర్శకుడు హను రాఘవపూడి ఒక కండిషన్ పెట్టాడని సమాచారం. అంతేకాకుండా మైత్రీ మూవీ మేకర్స్ వరుసగా మూడు సినిమాలు తమ ప్రొడక్షన్ హౌజ్‌లోనే చేసేలా అగ్రిమెంట్ చేసుకున్నారని కూడా వార్తలు వస్తున్నాయి. ఏది ఏమైనా ఈ బ్యాటీ లైఫ్ మాత్రం ఒక్క రోజులోనే మారిపోయిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇకా సినిమా షూటింగ్ కూడా మొదలవ్వకముందే.. ఇమాన్వీకి వరుస ఆఫర్లు క్యూ కడుతున్నట్లు వార్తలు వస్తుండడంతో రాత్రికి రాత్రి ఈ బ్యూటీ ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. మరి ప్రభాస్ సినిమా తర్వాత ఇమాన్వీ క్రేజ్ ఎంతలా పెరుగుతుందో చూడాలి. ఇదిలా ఉంటే ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్‌లో వస్తున్న సినిమాను స్వాతంత్రానికి ముందు జరిగిన సంఘటనల నేపథ్యంలో తెరకెక్కిస్తోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించి విడుదల చేసిన కాన్సెప్ట్ ఫొటో సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.

# మంచి ఛాన్స్ వదులుకున్న అల్లు అర్జున్..!



అల్లు అర్జున్ ఏదైనా ఈవెంట్ కి పాల్గొంటే చాలు ఆయన ఏం మాట్లాడతాడో అని ఆసక్తి మొదలైంది. ముఖ్యంగా మెగా వర్సెస్ అల్లు అంటూ ఫ్యాన్స్ మధ్య జరుగుతున్న ఈ గొడవల గురించి ఆయన ఏదైనా స్పందిస్తారా అని ఎదురుచూస్తారు. లేటెస్ట్ గా సుకుమార్ వైఫ్ తబిత సమర్పణలో రావు రమేష్ లీడ్ రోల్ ల తెరకెక్కిన మారుతి నగర్ సుబ్రమణ్యం ప్రీ రిలీజ్ ఈవెంట్ కు అల్లు అర్జున్ గెస్ట్ గా వచ్చాడు. తను మైక్ అందుకున్న ప్రతిసారీ తన ఆర్మీ గురించి చెప్పడం కామనే. ఈసారి కూడా స్పీచ్ లో తన ఫ్యాన్స్ ని బంగారం అంటూ వారిని ఖుషి చేశాడు అల్లు అర్జున్. ఐతే ఈ ఈవెంట్ లో అల్లు అర్జున్ ఒక గొప్ప అవకాశాన్ని వదులుకున్నాడని చెప్పొచ్చు. అదెలా అంటే ఎలాగు ఈవెంట్ సొంత వాళ్లదే అన్నట్టు కాబట్టి ఈవెంట్ లో నేడు జరుపుకునే మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే గురించి ప్రస్తావించి ఒక మెగా విష్ అందిస్తే సరిపోయేది. అల్లు అర్జున్ ఎంత పెద్ద స్టార్ అయినా చిరంజీవికి అభిమానే కాబట్టి మెగా ఫ్యాన్స్ అతన్ని ఎటాక్ చేయడం గురించి ఆలోచించే వారు. అలా కాకుండా ఈవెంట్ లో హీరోలను చూసి హీరో అయిన వాళ్లు ఉన్నారు. కానీ ఫ్యాన్స్ ని చూసి హీరో అయ్యానంటూ అల్లు అర్జున్ చెప్పుకొచ్చాడు. అంతేకాదు తన ఫ్రెండ్స్ కోసం తాను నిలబడతానని.. వారి కోసం ఎక్కడికైనా వెళ్తానని చెప్పాడు. అంటే ఇన్ డైరెక్ట్ గా అల్లు అర్జున్ తన స్నేహితుడు వైసీపీ నేత శిల్పా రవి కోసం వెళ్లడం గురించి మళ్లీ చెప్పుకొచ్చాడని ఆడియన్స్ కు అర్థమైంది. అసలే సోషల్ మీడియాలో ఈ ఇష్యూపై మెగా, పవర్ ఫ్యాన్స్ అంతా గరం గరంగా ఉంటే ఇప్పుడు మళ్లీ స్నేహితుల కోసం నేను నిలబడతా అని అల్లు అర్జున్ చెప్పడంపై ఆయన ఏం చెప్పదలచుకున్నాడో అర్థమైంది. ఐతే నిన్న ఈవెంట్ లో మర్చిపోయాడా లేదా కావాలని స్కిప్ చేశాడా అన్నది పక్కన పెడితే నేడు చిరు బర్త్ డే సందర్భంగా మెగాస్టార్ చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు అల్లు అర్జున్. చిరు అభిమాని అన్నది నైట్ ఈవెంట్ లో గుర్తురాలేదా ఇప్పుడు గుర్తొచ్చిందా అంటూ రకరకాల కామెంట్స్ పెడుతున్నారు. ఐతే వాళ్ల మధ్య ఏం జరుగుతుంది ఏంటి అన్నది పక్కన పెడితే.. అల్లు అర్జున్ ఫ్యాన్స్ విషయంలో చేస్తున్న కామెంట్స్ మాత్రం మెగా ఫ్యాన్స్ హర్ట్ అయ్యేలా చేస్తున్నాయి. మరి ఈ గొడవకు ఫుల్ స్టాప్ ఎప్పుడు ఎవరు పెడతారన్నది చూడాలి.

# 'విశ్వంభర' పోస్టర్ వచ్చేసింది




పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత, మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ.. ఫ్యాన్స్‌లో మరింత జోష్ నింపేందుకు విశ్వంభర ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది యూవీ క్రియేషన్స్ సంస్థ. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న భారీ సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర'. 'బింబిసార' విజయం తర్వాత వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. విక్రమ్, వంశీధర్ రెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ నిర్మాతలు. త్రిష, ఆషిక రంగనాథ్ ఈ సినిమాలో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ రోజు చిరంజీవి బర్త్ డే సందర్భంగా, అభిమానులకు కానుకగా ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ పోస్టర్ చూస్తుంటే వావ్ అనిపిస్తుంది. పోస్టర్ లో చిరంజీవి త్రిశూలం పట్టుకొని ఓ భారీ కొండపై కొత్త లోకంలోకి వెళ్తున్నట్టు ఉంది. పోస్టర్ చూస్తేనే సినిమా దానికి తగ్గట్టు ఉండబోతుందని తెలుస్తుంది. ఇక మెగాస్టార్ పుట్టిన రోజున ఇలాంటి పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేయడంతో ఈ పోస్టర్ వైరల్ గా మారింది. ఇక ఈ సినిమా సంక్రాంతి కానుకగా 2025 జనవరి 10 న రిలీజ్ కాబోతుంది.



# నాకు కోపం వచ్చిదంటే బ్లాక్‌బస్టర్ హిట్ పక్కా: నాని

మన మధ్యలో ఏదో తెలియని బంధం ఉంది. దానిని మరింత పటిష్టం చేసే సినిమా 'సరిపోదా శనివారం'. రిలీజ్ రోజున థియేటర్లన్నీ మార్మోగిపోతాయి' అన్నారు నాని. ఆయన కథానాయకుడిగా నటించిన పాన్ ఇండియా చిత్రం 'సరిపోదా శనివారం' ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకురానుంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అగ్ర నిర్మాత దిల్‌రాజు విడుదల చేస్తున్నారు.బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాని మాట్లాడుతూ 'ఈ సినిమా కోసం మీ అందరిలాగే ఆతృతగా ఎదురుచూస్తున్నా. తనవాళ్ల శ్రేయస్సు కోసం కోపాన్ని పాజిటివ్ వేలో ఉపయోగించే ఓ వ్యక్తి కథ ఇది. ఇప్పుడు నాకు కోపం వచ్చింది. నాకు కోపం వచ్చిందంటే బ్లాక్‌బస్టర్ హిట్ పక్కా (నవ్వుతూ)' అన్నారు. నాని గత చిత్రం 'దసరా'ను ఈ సినిమా బీట్ చేస్తుందనే నమ్మకం ఉందని, దర్శకుడు వివేక్ అద్భుతంగా తెరకెక్కించాడని దిల్‌రాజు తెలిపారు. గొప్ప కథను దర్శకుడు వివేక్ అంతే గొప్పగా తెరకెక్కించాడని, నాని నటన హైలైట్‌గా నిలుస్తుందని నిర్మాత డీవీవీ దానయ్య చెప్పారు. ఈ సినిమాలో తాను చారులత అనే బ్యూటీఫుల్ క్యారెక్టర్‌లో కనిపిస్తానని కథానాయిక ప్రియాంక మోహన్ పేర్కొంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**